# TELUGU ASSOCIATION OF METRO ATLANTA

## అట్లాంటా తెలుగు సంఘం

తెలుగు సంస్కృతి తామా స్రవంతి

# మన వూరి మాట

వార్షిక ప్రత్యేక సంచిక

దీపావళి పర్వదిన శుభాకాంక్షలు



# SKYLAND
BUSINESS CENTER



## Our Skyland Offices Provide

- Convenient, prestigious locations
- Fully furnished offices and mini-suites
- Conference and Training rooms for use
- High Speed Internet and Wi-Fi
- Unlimited domestic (US) long distance
- Security Entrance Gate Access every suite
- Mail collection and distributions
- On-site administrative/secretarial support
- Auxiliary Room available
- Business Lounge

**OFFICE SPACE**

**FOR RENT!**

For more details contact : *2486226887 , 770 888 2200*

www.skylandbusinesscenter.com info@skylandbusinesscenter.com

# INDEX విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | అధ్యక్షుని సందేశం | 4 |
| 2. | Chairman Message | 5 |
| 3. | TAMA Executive Committee | 7 |
| 4. | TAMA Board of Directors | 8 |
| 5. | తెలుగు సాంప్రదాయానికి అద్దం పట్టిన సంక్రాంతి సంబరాలు | 9 |
| 6. | TAMA Free Clinic | 14 |
| 7. | TAMA Indoor valleyball League | 16 |
| 8. | అట్లాంటాలో ఘనంగా ముగిసిన సిలికానాంధ్ర మనబడి సాంస్కృతికోత్సవం | 18 |
| 9. | Republic Day Celebrations | 20 |
| 10. | TAX Exemption & Savings Seminar | 22 |
| 11 | అప్పుడు – ఇప్పుడు – కవిత | 25 |
| 12. | ఉగాది వేడుకలు | 26 |
| 13. | మనబడి ఈస్టర్ ఎగ్ హంట్ | 31 |
| 14. | TAMA Immigration Seminar on EAD to H4 Dependents | 32 |
| 15. | అలరించిన అట్లాంటా తెలుగు మాట్లాట పోటీలు | 35 |
| 16. | విమానం ఎక్కాకా | 37 |
| 17. | Delta-TAMA Cricket Tournament | 40 |
| 18. | Dhim TANA Competitions | 44 |
| 19. | అట్లాంటాలో అలరించిన అవదాన సామ్రాట్ మేడసాని సాహితి సదస్సు | 49 |
| 20. | మూవీ మొఘల్ డా॥ దగ్గుబాటి రామానాయుడు | 54 |
| 21. | ATA -TAMA Volley Ball Tournament | 58 |
| 22. | అట్లాంటాలో అలరించిన తామా సాహితి సదస్సు | 60 |
| 23. | మనిషి బ్రతుకింతే | 63 |
| 24. | మనబడి | 65 |
| 25. | తామా నిర్వహించిన మరో గొప్ప కార్యక్రమం భక్తరామదాసు హరికథ | 67 |
| 26. | Indian Indipendence Day | 69 |
| 27. | TAMA Scholarships | 73 |
| 28. | Badminton Tournament | 75 |
| 29. | పాత జ్ఞాపకాల తీపి గుర్తులు... పల్లెకు పోదాం | 78 |
| 30. | బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో | 80 |
| 31. | Mahila Sambaralu | 81 |
| 32. | Chess Tournament | 85 |
| 33. | TAMA Tyla Public Speaking and Eassy Writing Contest | 89 |
| 34. | భగవంతుడిచ్చిన బిక్ష | 91 |
| 35. | దీపావళి | 92 |

# అధ్యక్షుని సందేశం



తెలుగు వారందరికీ దీపావళి శుభాకాంక్షలు. అట్లాంటా తెలుగు సంఘం అధ్యక్షునిగా గత 34 సంవత్సరాలలో ఎన్నడూ జరగని విధంగా ఈ ఏడాది కాలంలో 2015 కార్యవర్గంతో కలసి మునుపెన్నడు చేయనన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని చెప్పడానికి సంతోషపడుతున్నాను. కలసికట్టుగా పనిచేస్తే ఎంతటి అసాధ్యమైన పనినైనా విజయవంతంగా నిర్వహించి సంస్థను మరింత ముందుకు తీసుకొనిపోవచ్చుననే సత్యాన్ని ఈ ఏడాది కాలంలో నిరూపించాము.

"నేటి బాలలే రేపటి పౌరులు' అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని పిల్లలను విద్యా, వైజ్ఞానికంగా చైతన్య పరిచేందుకు పిల్లల కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిచ్చాము. అందులో భాగంగా తామా సిలికానాంధ్రా వారి భాగస్వామ్యంతో మనబడి కార్యక్రమంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో 200 మంది పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నందుకు గర్వకారణంగా ఉంది. రాబోయే రోజుల్లో ఈ విద్యార్థుల సంఖ్య మరింత పెంచాలని భావిస్తున్నాము. అంతేకాకుండా పిల్లలకు చెస్, వ్యాసరచన, వకృత్వ పోటీలు వంటివి నిర్వహించి వారిలో పోటీతత్వాన్ని పెంపొందించాము.

భారతదేశం నుండి వచ్చిన వయస్సు రీత్యా పెద్దవారందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు తామా ఆధ్వర్యంలో వారం, వారం, ఉచిత వైద్యసేవలు అందిస్తున్నాము. ఈ క్లినిక్‌లో పాల్గొని ఉచిత వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

విద్య, వినోదం, ఆరోగ్యం, సాహిత్యం, సాంస్కృతికం, క్రీడల వంటి విషయాల్లో మరెన్నో కార్యక్రమాలను నిర్వహించాము. భారత స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నాము. గతంలో ఆగిపోయిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించుకొని విజయవంతంగా నిర్వహించుకొన్నాము.

నాపై అచంచల విశ్వాసంతో 2015లో నన్ను అధ్యక్షునిగానూ, నా సహచర కార్యవర్గాన్ని ఎన్నుకొన్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తామా కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు, వాలంటీర్లు అందరి సహకారంతో సంస్థను మరింత అభివృద్ధి చేశానని భావిస్తున్నాను. రాబోయే రోజుల్లో కూడా నూతన కమిటీకి నా పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

ఈ కార్యక్రమాలన్నీ విజయవంతంగా నిర్వహించడానికి ఆర్థికంగా చేయూతనిస్తూ తమ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్న దాతలకు సంస్థ తరుపున సర్వదా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ ఏడాది కాలంగా అట్లాంటా తెలుగు సంఘం కార్యక్రమాల్లో నాతో పాటు శ్రమిస్తూ, నన్ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తామా సభ్యులకు, వాలంటీర్లుకు ఎంతో సమయాన్ని వెచ్చించి తెలుగు నేర్పిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు, తెలుగు కమ్యూనిటీ వారికీ, నా సంకల్పానికి ప్రతినిత్యం చేయూతనిస్తూ, నన్ను ముందుకు నడిపిస్తున్న నా సహధర్మచారిణికి, అందరికీ పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

మీ... **వినయ్ మద్దినేని,**
అధ్యక్షులు,
అట్లాంటా తెలుగు సంఘం.



# Chairman Message

## Rajesh Jampala,

Chairman, TAMA Board - 2015

*Imagine a meeting among five or six families thirty four years ago to reminisce about our culture and just socialize, growing into dynamic organization with a member base in the thousands and keeps growing every year. Not only have we grown as an organization, but also our responsibilities towards the community. Of course, I am talking about our beloved organization Telugu Association of Metro Atlanta (TAMA).*

*I am humbled as well as elated to serve as the Chairman of the Board of Directors of TAMA in 2015. I am thankful to all the members of the board for reposing their faith in me in leading the organization this year.*

*The Board has been tasked with managing Long Term Projects and also working closely with the Executive Committee in guiding TAMA. During my considerably long association with TAMA as a volunteer, as a board member, Board secretary and now as Chairman, this has been the busiest year for TAMA where we had done events at a rate of two every month.*

*Conducting seminars on Taxes and Immigration as part of networking seminars, running a free clinic serving visiting parents from India, providing merit based scholarships for students in economically backward sections are some of the highlights of the year that we have worked on. As part of our TAMA scholarship program conducted at Ravindra Bharathi in Hyderabad, we have donated more than $7000 to students in need and are toppers in their government schools from each district in Andhra Pradesh and Telangana. The program supported by generous donors and gracious volunteers evoked great response from the recipients and also inspired them to contribute to TAMA and also such programs in the future.*

*TAMA Clinic reached new heights this year as we were able to help parents visiting from India with the support of great doctors who have been volunteering their services and we are glad to convey that we will continue running the clinic weekly. We have also acquired new premises especially for the clinic and would need your support for the continuous running of the clinic. We are trying to reach corporate sponsorships for the clinic and hope to make it a self-sustaining entity. As of today, we already received a corporate donation and we hope to gain more in the long run.*

*TAMA membership benefits is another program for life members that has been gaining momentum. ID cards have been printed and being distributed during all TAMA functions. We already have discount benefits at certain Indian restaurants and grocery stories. With your support and growing membership base, we can approach more businesses to get benefits for TAMA life members. We envision benefits to make up for the cost of the life membership in less than two years.*

*Additional programs we are working on include identifying multiple revenue sources, maintaining a full-fledged library and many more. Which leads to the idea of the need to own a building for our own. Even though the idea was conceptualized a couple of years ago, we were not able to focus on it afterwards. With all the activities that we are doing including supporting Silicon Andhra MANABADI for teaching Telugu to our kids where more than 5 classes are held in the TAMA office location, I strongly believe we should definitely do a feasibility study on the acquisition of a building or premises in the near future. I will do my level best in my continuous support for this plan. The path has been pared as I believe we are follwing the right direction and hoping to see TAMA reaching the glorious heights we have envisioned.*

*Once again, I thank my team on the Board of Directors, Executive Committee and the entire Telugu community for giving me the opportunity to serve as the Chairman and I hope I was able to live up to your expectations.*

# Special Thanks To Our Sponsors

## GOLD SPONSORS

- PARAMOUNT Software Solutions
- SKYLAND BUSINESS CENTER

## SILVER SPONSORS

- American Telugu Association (ATA)
- BEST BRAINS — ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK
- VENSAI TECHNOLOGIES
- eiS — Reporting • BI • Solutions
- IDRIL Services
- YUPPTV — Live TV | Catch-up TV | TV Shows | Movies
- delta INFORMATION SYSTEMS, INC
- www.virtuegroup.com VIRTUE GROUP — Operational Excellence - Conventional Wisdom
- IST InfoSmart Technologies Inc. Software Solutions Provider
- Taste of India — Service . Food . Experience

## BRONZE SPONSORS

- Beats & Events
- BELLSOFT
- Corpsystems
- Datum
- VCIT SOLUTIONS — CONSULTING STAFFING TRAINING
- H2K Infosys, LLC
- Krishna TRAINING.COM
- Sri Krishna Vilas — Chain of Restaurants
- Prudential
- Serenity Infotech
- PEPPERS
- Bytegraph EVENTS

# TAMA Executive Committee



**Vinay Maddineni**
President



**Venkat Meesala**
Vice President



**Sri Harsha Yerneni**
General Secretary



**Rajesh Yallabandi**
Treasurer



**Venkatapati Raju Mandapati**
Cultural Secretary



**Venkateswara Rao Gadde**
Education Secretary



**Murali Boddu**
Literary Secretary



**Priya Balusu**
Media Secretary



**Kranthi Kumar Reddy Budidha**
Technology Secretary



**Ram Bandreddi**
Event Secretary



**Venkata Manoj Tatikonda**
Sports & Youth Secretary



# TAMA Board of Directors


**Rajesh Jampala**
Chairman


**Nageswara Rao Doddaka**
Secretary


**Vinay Maddineni**


**Devanand Kondur**


**Sudhakar Vallurupalli**


**Vijay Kothapalli**


**Venkat Adusumilli**


**Krishna Bojja**


**Subba Rao Maddali**


**Ram Maddi**


**Mahesh Pawar**





# తెలుగు సాంప్రదాయానికి అద్దం పట్టిన 2015 'తామా సంక్రాంతి సంబరాలు'

*పతంగులతో అలంకరించబడ్డ చక్కని వేదిక, తెలుగుదనం ఉట్టిపడేవిధంగా ముస్తాబైన ఆడపడుచులు, పండగ సంబరాలతో పరిగెత్తే పిల్లల మధ్య కొత్త బలగంతో 2015 నూతన కార్యవర్గం నిర్వహించిన పారామౌంట్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్- 'తామా సంక్రాంతి' సంబరాలు మనవూరి సంక్రాంతి పండుగ కోలాహలాన్ని గుర్తుచేసాయని చెప్పుకోవడంలో అతిశయోక్తి లేదు.*

17 జనవరి నాడు నోర్‌క్రాస్ హైస్కూల్‌లో జరుపుకున్న ఈ కార్యక్రమం, సాయిబాబా దేవాలయ సహకార – సంస్థాపకులైన సుంకర రంగారావు గారుతో పాటు పారామౌంట్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ అధ్యక్షుడు ప్రమోద్ సజ్జ తామా కార్యవర్గం సమక్షంలో జ్యోతిని వెలిగించి గణపతి ప్రార్థనతో ప్రారంభించారు.

కామన్స్ ఏరియాలో జరిగిన ముగ్గుల పోటీలు, మెహంది మహిళలను, చిన్నారులను ఎంతగానో అలరించాయి.

తామా అధ్యక్షుడు వినయ్ మద్దినేని ప్రేక్షకులకు స్వాగతం తెలిపిన తదనంతరం సాంస్కృతిక కార్యదర్శి వెంకటపతి రాజు

అట్లాంటా తెలుగు వారికి సుపరిచితురాలైన ప్రముఖ గాయని విజయలక్ష్మి గారిని కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పరిచయం చేసారు. తామా విజయవంతంగా నిర్వహిస్తున్న సిలికాన్ ఆంధ్రా 'మనబడి' విద్యార్థులు పాడిన 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' పాటతో ప్రారంభమై వందకు పైగా పిల్లలు నిర్విరామంగా ప్రేక్షకులను ఉ ర్రూతలూగించారు. చిన్నారులు పాడిన జై చిరంజీవ, కనిపెంచిన మా అమ్మ, తేనెల తేటల మాటలతో, చిన్ని, చిన్ని ఆశ' లాంటి అణిముత్యాలైన పాటలు, హేమశిల్పగారు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం, డాజ్లర్స్ గ్రూప్ వారి జిగేలుమనే డాన్సు, పండుగ భువికొచ్చిన వేళ, కల్కినాటికలు ప్రేక్షకులను అలరించాయి.

'ఇలాంటి వేదికలలో పిల్లలకే ప్రాధాన్యత' అని పలుసార్లు అంటూ తన బాణిలో గమ్మత్తైన సరదా కబుర్లు జోకులతో యం.సి చేసిన విజయలక్ష్మి గారు కొన్ని చక్కని పాటలు అందించి సంక్రాంతి పండుగకు మరింత అందాన్ని తెచ్చిపెట్టారు. పండుగ సంబరాన్ని ఆస్వాదించడానికి నిర్వహించిన 'సాంప్రదాయ దుస్తుల పోటి' ఫ్యాషన్ షో ఇంకా ముగ్గుల పోటీ ఉత్సాహవంతులైన పిల్లలకు పెద్దలకు ఆకర్షణీయమైన అంశాలుగా నిలిచాయి.

తామా సంక్రాంతి కార్యక్రమంలో ఒక భాగంగా అట్లాంటా యన్.టి.ఆర్. ట్రస్టు వారుప్రత్యేకించి నిర్వహించిన నందమూరి తారక రామారావు గారి 19వ వర్థంతి సందర్భంగా పలు తెలుగువారు, అభిమానులు పూలగుచ్చాలతో నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించిన తరువాత శ్రీ కృష్ణవిలాస్ యజమాని సతీష్ ముసునూరి గారు యన్.టి.ఆర్. గారు తెలుగు రాష్టానికి తెచ్చిపెట్టిన ఘనత గురించి మాట్లాడారు.

కాన్సర్‌తో బాధపడుతున్న మూడేళ్ళ చిన్నారి సాయి కోసం కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు తమ వంతు సాయం చేయడం వారి కుటుంబ స్నేహితులు కూడా అభినందించారు.

రాఫెల్‌డ్రా, పలురకాల స్టాల్స్ చిన్న పిల్లలకు పిజ్జా, స్కూల్ కామన్స్ ఏరియాలో కొలాహలాన్ని సృష్టించాయి. కార్యక్రమం మధ్యలో తామా బోర్డు ఛైర్మన్ రాజేష్ జంపాల బోర్డు తలపెట్టి నిర్వహిస్తున్న పలు ప్రాజెక్టుల గురించి వివరించారు. ఆ తరువాత తామా అధ్యక్షుడు 2015లో వారి బృందం తలపెట్టిన నూతన విధానాలను గురించి మాట్లాడారు. తామా క్రీడా కార్యదర్శి మనోజ్ తాటికొండ రాబోయే క్రీడల పోటీల వివరాలు ఇవ్వడం జరిగింది. పెప్పర్స్ రెస్టారెంట్ వారు విందును అందించడం ఇదే మొదటి సారి.

మెంబెర్షిప్ కార్డు వలన ఉపయోగాలు విన్న కొంతమంది ప్రేక్షకులు అక్కడే క్రొత్త సభ్యత్వం తీసుకోవడం ఆనందించదగ్గ విషయం.

తామా సంక్రాంతి కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన పారామౌంట్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ ప్రమోద్ సజ్జకు సదా రుణపడి వుంటుంది. తామా ఉపాధ్యక్షుడు వెంకట్ మీసాల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి సంస్థ, ఇంకా వ్యక్తులకు పేరు పేరున 'ఓట్ ఆఫ్ థ్యాంక్స్' చెప్పడంతో కార్యక్రమం ముగిసింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ఆడియో, లైటింగ్ అందించిన డి.జె. దేవ్ గారికి, ఫోటోలు, వీడియోలు తీసిన శ్రీదర్ వాకిటి, ప్రవీణ్ బొప్పన గారికి, ముగ్గులపోటీలకి, సాంప్రదాయ దుస్తుల పోటీకి గిఫ్ట్‌కార్డ్లు ఇచ్చిన ట్రావెల్ ఇజో, రాఫెల్











ఫ్రైజ్‌కి, చీరలు ఇచ్చిన విజయ కలెక్షన్స్, గిఫ్ట్‌కార్డ్స్ ఇచ్చిన స్వప్న రెస్టారెంట్, టేస్ట్ ఆఫ్ ఇండియా వారికి, అలాగే అలుపెరగని వాలంటీర్లకి (అఖిల్ విశ్వనాధ్, హరిప్రియ దొడ్డాక, అర్చనారెడ్డి, రవీంద్రసేన, శశికళ కమ్మరి, పూజిత బుస్స, ప్రియాంక యరకరాజు, వందన కానూరి, కృష్ణ వేములపల్లి, అరుణ్ పోలిశెట్టి, వినయ్ కటకం, రాజేష్ అలగందుల, శివచరణ్ చితికేశి, ప్రవీణ్ గజ్జెల, భరత్ మద్దినేని, రామ్ ఇంకా ఎందరో) తామా కార్యవర్గం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

























*With Best Compliments From*

AMERICAN TELUGU ASSOCIATION

ATA

అమెరికా తెలుగు సంఘం

# ATA Silver Jubilee Conference

July 2016, Chicago

Host :

**American Telugu Association**

**అమెరికా తెలుగు సంఘం**




# TAMA Free Clinic

Telugu Association of Metro Atlanta (TAMA) has been part of the Atlanta Telugu community for the past 34 years. Established in 1981, TAMA is one of the longest serving organizations within the Atlanta Indian community. Although TAMA started as a cultural organization, it has evolved based on the needs of the community providing social service activities for people in need. We have been involved in raising funds in time of need for a multitude of unfortunate incidents, be it the death of community members, fires at apartments as well as natural disasters in India.

The idea for the TAMA clinic started in the year 2013 when we saw the need for helping the elders in the community who are visiting their children and did not have access to basic health care needs. And the idea came into fruition in 2014 with TAMA Free Clinic getting official recognition from Georgia Department of Public Health. Also TAMA is the only local ethnic organization perhaps in the entire USA to run a free clinic.

By renting out an additional room alongside the existing TAMA office, the clinic became operational with a couple of registered volunteers (needed to be certified by GADPH) helping the doctors once a month. Starting in 2015 the registered volunteers went up to fourteen and with 6 doctors of different specializations working towards this goal, the clinic has grown leaps and bounds. Starting summer of 2015, TAMA Clinic is operating every week open on Wednesdays starting at 7:30 PM. And most of the times it has been open past 10 PM.

General Checkups, Basic tests for Diabetes and Blood pressure are done at the Clinic. Prescriptions for basic ailments as well as dental related problems are also provided as needed. TAMA has also worked with Quest diagnostics to get blood tests done at a discounted price for people referred from TAMA Clinic.

As of now, TAMA Clinic has served more than 500 people and based on the average attendance will have served more than 700 people by end of the year. With the objective of serving visiting parents who may be uninsured or underinsured and keeping their needs in mind, we have recently rented two office suites in the ground floor dedicating them to the clinic. We have also started taking online appointments for expedited services and making sure the wait time is minimal.







We are glad to announce that TAMA Clinic received a Certificate of Appreciation from Georgia Department of Health for the outstanding contributions of the volunteers and staff at the TAMA clinic. It was no wonder that we received this achievement as we have 2 to 3 doctors available every week and close to 300 volunteer hours spent in this initiative.



In order to continue these services, we are requesting funds from donors so that we would be able to consistently maintain the same level of service to the community. The major expense would be going towards the rent of the facility and the supplies needed. We are making sure to



keep the costs to a minimum as we seek donations from the community. Please donate generously as every penny counts towards this noble cause.

Donations can be done through our website also. Please visit www.tama.org/payments and at the bottom of the page where it says Other Payments, add Clinic in the description section and donate the amount.

# TAMA Indoor Volleyball League



TAMA is excited to introduce first ever indoor volleyball league in the year 2015 and the response to the event was tremendous with the interest shown by Atlanta volleyball players by participating in this three months long tournament.

Peppers Indian Restaurant along with IDRIL services sponsored this event.

The tournament concluded after 3 months of spectacular volleyball which witnessed great









spikes, blocks and defense. Unicorn Alpharetta One were crowned the winners, SVK Systems United VC were runners up, Delta Volleybulls came in 3rd place and Crossfires 4th place. Trophies were presented to teams in the first four places at TAMA Ugadi Utsavalu from Hands of Tollywood Actress Kamalinee Mukherjee





# BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

for as low as **$79** per month

## ONE-ON-ONE ATTENTION
## COMMON CORE CURRICULUM

**ABACUS**

Can your child calculate 394 x 487 within a matter of seconds without a calculator?

Yes, we can improve your child's speed and accuracy in math while developing his/her photographic memory.

**MATH**

Is your child bored of repetition?

Our non-repetitious program motivates your child to learn math and improve critical thinking while solving analytical problems.

**ENGLISH**

Is your child getting enough nourishment in English?

Our English program includes Reading Comprehension, Intensive Writing, Spelling, Vocabulary and Grammar to help your child excel in all areas of English.

**G.K.**

Does your child learn beyond what is taught in school?

We provide the first and only available GK program in the U.S. designed to make your child a global competitor.

*Multiple subject discounts available

**CUMMING**
765 Peachtree Pkwy, Suite 3
Brannon Office Park, Cumming,
GA-30040 cumming@bestbrains.com
Phone : 770-299-0000

**ALPHARETTA**
11105 State Bridge Road, Suite 150
Alpharetta, GA-30022
alpharetta@bestbrains.com
Phone:770-299-0000

www.bestbrains.com

# అట్లాంటాలో ఘనంగా ముగిసిన సిలికానాంధ్ర మనబడి సాంస్కృతికోత్సవం వేడుకలు

*అట్లాంటాలో దిగ్విజయంగా జరిగిన తామా - సిలికానాంధ్ర మనబడి ద్వితీయ సాంస్కృతికోత్సవ కార్యక్రమం ద్వారా అమెరికాలో కాలిఫోర్నియా బే ఏరియాలో విజయవంతంగా మొదలైన మనబడి సాంస్కృతికోత్సవాల పరంపర కొనసాగుతోంది. ఫిబ్రవరి పదిహేనవ తేదీ ఆదివారం అట్లాంటా నగర సీమల్లోని బెర్క్మర్ హైస్కూల్ వేదికగా, దాదాపు ఐదు వందల మందికిపైగా తెలుగు భాషాభిమానుల సమక్షంలో కన్నులపండువగా, వీనుల విందుగా ఈ కార్యక్రమం ముగిసింది.*

ముందుగా గణపతి మరియు సరస్వతి ప్రార్థనతో కార్యక్రమం ప్రారంభమైంది. తరువాత వేదపండితులు పిల్లలకు ఆశీర్వచనాలు అందించారు. తరువాత వివిధ తరగతుల విద్యార్థులు, ఉపాధ్యాయులు జట్లుగా నడుస్తూ శోభాయాత్ర నిర్వహించిన పిల్లల సంప్రదాయ మిలమిలల మధ్య ‘తెలుగు భాషాజ్యోతి’ మూడు తరాల చేతుల మీదుగా ప్రజల స్ఫూర్తి కై ప్రేక్షకుల అందరి చేతులూ మారింది.

దాదాపు 110 మంది బాలబడి, ప్రవేశం, పస్రూనం, ప్రకాశం తరగతులు చదువుతున్న విద్యార్థులు, మనబడి తరగతులలో నేర్చుకొనే పాఠ్యాంశాల ఆధారంగా తమ ప్రతిభని, చక్కని సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో అందించి, అందరి అభిమానాలు పొందారు. తెలుగుభాషపై ఉన్న అవగాహనను చక్కగా ప్రదర్శించారు. తెలుగు సంప్రదాయంపై ఉన్న మక్కువను చాటారు. చిట్టిపొట్టి పాటలు, దేశభక్తి గేయాలు అవలీలగా పాడుతూ శాస్త్రీయ సంగీత రీతులలో అన్నమయ్య కీర్తనలను



రాగయుక్తంగా ఆలపించారు. అవే కాక పొడుపు కథలు, మనబడిలో మా చదువు, సుమతి శతకాల, వేమన పద్యాల అర్థాలతో పాటు, పరమానందయ్య శిష్యుల కథల్లోని గుమ్మడికాయల దొంగ, మనబడి పిల్లల సరదాలబడి వంటి నాటికలే కాకుండా వక్రతుండం, సరసి శబ్దం, పంచభూతాలు, ముద్దుగారే యశోద, బ్రహ్మమొక్కటే, షిర్డీయాత్ర, ఏ దేశమేగినా వంటి ఎన్నో అలరించి, మురిపించే నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులని ఆహ్లాదపరిచారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన సిలికానాంధ్ర మనబడి ముఖ్య ఆర్థిక కార్యనిర్వాహణాధికారి కొండుభొట్ల దీనబాబు గారు మాట్లాడుతూ ‘ఎందరో గురువులు, సమన్వయ కర్తలు, భాషా సైనికులు తమ విలువైన సమయాన్ని, అమూల్యమైన మేథస్సుని ఇచ్చి మనబడిలో తెలుగు నేర్చుకొనే





పిల్లలని భావి తెలుగు నాయకులుగా తీర్చిదిద్దుతున్నారు. ఆ పిల్లల ప్రతిభకి మనబడి సాంస్కృతికోత్సవం అద్దం పడుతుంది అని అన్నారు. అనంతరం మనబడి ప్రాచుర్యం అధినేత, అట్లాంటా సమన్వయకర్త, విజయ్ రావిళ్ల అట్లాంటా మనబడి ప్రస్థానం గురించి మాట్లాడారు. మనబడి భాషా సైనికుల జట్టులో ఉపాధ్యాయులైన సుచేత కాంచనపల్లి, విశ్వభారతి అన్నే, కిషోర్ దేవరపల్లి, సురేష్ ధూళిపూడి, హేమ అక్కినేని, నీలిమ బుడింలను ప్రేక్షకులకు పరిచయం చేశారు. అంతేకాకుండా ఈ కార్యక్రమాలని పర్యవేక్షించినటువంటి నాగిని మాగంటి, సుష్మాకిరణ్ కొసరాజు, నగేష్ దొడ్డాకలు కీలక పాత్ర వహించారు అంటూ వేర్వేరు తరగతుల కార్యకర్తలను కూడా పరిచయం చేశారు.

అట్లాంటా తెలుగు సంఘం అయిన తామా వారి సహాయ సహకారాలు గురించి కొనియాడుతూ తామా కార్యవర్గ సభ్యులను పరిచయం చేయడం జరిగింది. తామా నాయకత్వ సభ్యులు



మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాగే తమ సహకారాన్ని అందిస్తామని మరింత అభివృద్ధికి తోడ్పడతామని తెలియజేశారు. తామా వారి సహకారాన్ని గుర్తించి సిలికానాంధ్ర మనబడి వారు వారిని సత్కరించడం జరిగింది. తామా వారితో పాటు తమ సహకారాన్ని అందించిన ఐ.డి.ఆర్.ఐ.యల్. సంస్థని గుర్తించడం కూడా జరిగింది.

తామా విద్యా కార్యదర్శి వెంకి గద్దె తామా తరుపున మనబడికి సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. బైట్ గ్రాఫ్ ప్రశాంత్ గారు తన చక్కని ఆడియో / వీడియో /ఫోటో / లైటింగ్ తో ఈ కార్యక్రమ విజయానికి తోడ్పడ్డారు. 'శ్రీ కృష్ణ విలాస్' వారి తెలుగు విందు భోజనం అందరికీ సంతృప్తిని ఇవ్వడంతో అట్లాంటా మనబడి సాంస్కృతికోత్సవం విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమం అద్భుతంగా జరగడానికి తోడ్పడిన కార్యకర్తలు : సుష్మ జుజుల, నాగిని మాగంటి, ప్రియ ధూళిపాళ్ళ, రజిత గుడిపాటి,



శాంతి యలమంచి, అపర్ణ మాడిచెట్టి, అనూరాధ రామిశెట్టి, కిరణ్ కొమ్మలపల్లి, హరనాధ్ బొల్లా, భావన లింగమనేని, జ్యోతి దేవరపల్లి, నిర్మల పీసపాటి, శ్వేత మచని, శ్రీదేవి పీసపాటి, దిలీప్ పుల్లభొట్ల, మల్లి, కృష్ణ పోస, రంజిత్, శ్రీనివాస్ గుండారపు, నగేష్ దొడ్డాక, ప్రియ బలుసు, సుబ్బారావు మద్దాళి, మనోజ్ తాటికొండ, క్రాంతిరెడ్డి, మురళి బొడ్డు, రాజేష్ యల్లబండి, వెంకట్ అడుసుమల్లి, శ్రీహర్ష యేర్నేని, అర్చనారెడ్డి, వినయ్ మద్దినేని, వెంకట్ మీసాల, వెంకటేశ్వర రావు గద్దె, రామ్ బండ్రెడ్డి, రాజేష్ జంపాల, విజయ్ కొత్తపల్లి, మహేష్ పవార్, విజయ్ రావిళ్ళ అందరికీ తామా –సిలికానాంధ్ర తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.



# Republicday Celebrations













# 3 Locations in Atlanta: Alpharetta, Cumming, Dunwoody

**ALPHARETTA**
5490 McGinnis Ferry Rd
Ste 217 (TAMA Office)
Alpharetta GA 30005

**CUMMING**
829 Atlanta Hwy
Cumming, GA 30040

**DUNWOODY**
7000 Peachtree Dunwoody Rd NE
Bldg #11 Ste # 301
Atlanta, GA 30328

## సిలికానాంధ్ర మనబడి

భాషాసేవయే భావి తరాల సేవ

ప్రవాసాంధ్రుల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ తగ్గ చారిత్రాత్మక అధ్యాయం

**VOLUNTEER TELUGU TEACHERS NEEDED**

In Association with

TAMA




అడ్మిషన్లు జరుగుచున్నవి
సెప్టెంబర్ 12, 2015 నుండి
తరగతులు ప్రారంభం

## 2007 నుంచి సిలికానాంధ్ర మనబడి తిరగ వ్రాస్తున్న తెలుగు స్వర్ణయుగ చరిత్ర పుటలు :

- అమెరికా లోని 35 రాష్ట్రాలతో పాటు యూకే, కెనడా, సౌత్ ఆఫ్రికా, కువైట్, నార్వే , నెదర్‌లాండ్స్, హాంగ్‌కాంగ్, న్యూజిలాండ్, సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, స్కాట్‌లాండ్, జెడ్డా తదితర దేశాలలో విజయవంతంగా తరగతులు
- 4300 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు, శని/ఆదివారం రెండు గంటల తరగతులు, త్రైమాసిక పరీక్షలు
- శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం గుర్తించిన ప్రణాళిక, విజయవంతమైన బోధనాపద్ధతులు
- ప్రకాశం మరియు ప్రభాసం స్థాయిలలో జూనియర్ మరియు సీనియర్ అర్హత పట్టాలు, స్నాతకోత్సవాలు
- 350+ అత్యుత్తమ ఉపాధ్యాయులు! 1000+ మనబడి భాషా సైనికులు దాదాపు 2.5 లక్షల గంటలకు పైగా సేవ!
- 450+ పట్టభద్రులు, మనతరం బలం, భావి తెలుగు నాయకుల దళం!
- 55+ సాంస్కృతికోత్సవాలు, 430+ బాలానందం కార్యక్రమాలు, తెలుగు మాట్లాట మూడవ విడత ఏర్పాట్లు

# Tax Exemptions & Savings Seminar



*The first TAMA Networking/Business Seminar for 2015 started off on a successful note with more than 100 people in attendance. The two-hour session held at Sri Krishna Vilas on 1st March was the most attended and enthusiastic seminar in the recent TAMA networking / business seminar events.*

The topic '**Tax Savings and NRI Taxation**' presented by **Prabhakar Boyapally from Reddy CPA** is a very relevant and timely topic as he talked about the general tax system in detail and touched upon various facets of the system like Basic Income tax structure, tax saving opportunities (401K, HSA, FSA, 529 plans, etc.), valid and invalid adjustments and deduction, child care credits, higher education credits and many more. Prabhakar also talked about the concepts of the corporations (LLC, S-CORP) and the also the retirement contribution options within them. By the way, Prabhakar has been helping TAMA in filing taxes and auditing the accounts.

Following this with the NRI taxation system, Prabhakar talked about the taxation of income from India, what needs to happen and the concept of







After a break for tea and snacks, Prabhakar took some time to answer questions from the audience. This has been a very educating and entertaining session and based on the input and enthusiasm of the audience, we are planning one more session mainly focused on NRI Taxation very soon.

The evening ended with the entire EC and Board present thanking Prabhakar for volunteering to make this presentation and the Chairman of the Board Rajesh Jampala talking about the plans for long term projects and future seminars like this for the benefit of the community.

Prabhakar also requested the community to give input for the seminar and also for additional topics that can be presented. President Vinay Maddineni thanked the audience for their participation and also invited all for the upcoming Ugadi celebrations on Mar 21st.

TAMA would like to thank **Viju Chiluveru** and **Nagesh Doddaka** for facilitating this event, coordinating with TAMA EC and Board and making it a success. We would also like to thank Sri Krishna Vilas for accommodating a last minute venue change. And also appreciate **Kiran Mudigonda and team from Vakiti creations** for covering the event and for the media coverage.

TAMA has been organizing Business Networking Seminars since 2011. The focus of past events was on Business Franchises, Cloud Computing, Student Loans, Will and Estate Planning, How to prepare for Worst Economic Times. Several professional from Indian community moderate these sessions.

Double Taxation Avoidance agreement (DTAA) and briefly touched upon repatriation opportunities.

The presentation went off for almost two hours without a break which had the audience in rapt attention and waiting for more.



**Delta Information Systems, Inc**

delta
INFORMATION SYSTEMS, INC
Together, we can do IT better!

## Hiring CPT / OPT / H1B / EAD / GC / Citizens

Since 1997, Delta Information Systems has been building dedicated and committed relationships with clients and employees. Delta has been providing comprehensive solutions to its clients and unrivalled career growth opportunities to its employees by leveraging cutting edge technologies and practices. For over 17 years, Delta has been a banner firm to which many companies turn to for their IT consulting and services needs.

- Extensive support network will be provided for your career development
- Attractive percentage based salary model
- Health insurance and 401(k)
- H1B and GC sponsorship for all eligible employees
- Sign on bonus upto $7,500.00
- Immediate GC sponsorship for H1B transfers
- E-verified company



For more information, please contact us at anytime.

**Delta Information Systems, Inc**

220 Prospect Place, Alpharetta, GA 30005

**www.deltainfosys.com**

Srinivas Lavu : 770-329-5642, slavu@deltainfosys.com

Bharath Maddineni : 678-772-1681, bmaddineni@deltainfosys.com

# అప్పుడు - ఇప్పుడు

కవిత

- రాధిక నోరి

మారాయి రోజులు తీసుకొచ్చాయి ఏవో మార్పులు
మారకుంటే అందరికీ మోసుకొస్తాయి ఎన్నో చిక్కులు

ఆడ మగ తేడా తెలిసేది అప్పుడు
ఆడెవరో మగెవరో కనుక్కోవడం కష్టం ఇప్పుడు

వివాహమంటే ఆడ మగ మధ్య బంధం అప్పుడు
ఆడ ఆడని మగ మగని పెళ్ళాడే విచిత్ర బంధాలు ఇప్పుడు

సాహిత్య సంగీతాల సౌరభాలు విరజిమ్మేవి పాటల్లో అప్పుడు
వాయిద్యాల హోరు తప్ప ఇంకేవి వినిపించవు, అవి పాటలా, ఇప్పుడు

కదలకుండా నిలచినా గాన ప్రతిభతో విరాజిల్లేవారు గాయకులు అప్పుడు
కాలు నిలవకుండా నృత్యం చేస్తూ విజృంభిస్తున్నారు గాన కళాకారులు ఇప్పుడు

శరీరాన్ని దుస్తులతో ఎంత ఎక్కువ కప్పితే అంత అందం అప్పుడు
మరి శరీరాన్ని ఎంత ఎక్కువ చూపిస్తే అంత చందం ఇప్పుడు

పరాయివారిని చేయంత దూరంలో వుంచితే మర్యాద అప్పుడు
చేయి చేయి కలిపి అందరితో ఆంతరికంగా మసలటం ఆధునికం ఇప్పుడు

తల్లి, తండ్రి, పిల్లలు, కుటుంబం, వివాహం సంప్రదాయం అప్పుడు
పెళ్ళి ప్రమేయం లేకుండా సహజీవనం, పిల్లల్ని కనటం ఫ్యాషన్ ఇప్పుడు

వినయ విధేయతలు, సంతోషం, సహనాలు మంచి లక్షణాలు అప్పుడు
అవన్నీ చేతకానితనం, గొప్పలు, ఆడంబరాలే చెల్లుతాయి ఇప్పుడు

పెరుగుట తరుగుట కొరకే! ఎగురుట విరుగుట కొరకే!
మంచిరోజులు రాకపోయేనా? ఈ వింతలన్ని మారకపోయేనా?

# ఉగాది వేడుకలు

**అట్లాంటా చరిత్రలోనే 2015 ఉగాది వేడుకలు గతంలో ఎప్పుడూ జరగని విధంగా 100 మంది వాలంటీర్లు 1400 మంది ప్రేక్షకుల సమక్షంలో జరిగాయి. తామా సంస్థ 2015 మన్మథనామ సంవత్సర ఉగాది వేడుకలను మార్చి 21వ తేదీన వేడుక నిర్వాహకులు స్కైలాండ్ బిజినెస్ సహకారంతో ఘనంగా జరిపారు. మిడో బ్రూక్ హైస్కూలు, నార్ క్రాస్, జి.ఎ. వద్ద జరిగింది.**

ఉగాదికి ముందే వసంతఋతువు వచ్చినట్లుగా ఉంది. శనివారం సాయంత్రం ఉగాది వేడుకలు ప్రారంభం అయ్యాయి. శుభసూచికంగా ఉదయాన్నే వర్షం కూడా వచ్చింది. వేడుక అందాల తార కమలినీ ముఖర్జీ ('ఆనంద్' మరియు 'గోదావరి' హీరోయిన్) ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా మొదటగా అధ్యక్షులు శ్రీ మద్దినేని వినయ్ గారు ప్రేక్షకులను ఆహ్వానించారు. మొట్టమొదటగా ఆది దేవుడైన గణేషునికి ఓం శ్రీ గణనాయక పాటతో సమిష్టి కృషి, పక్కా ప్రణాళికా ఫలితంగా వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరూ సంతోషంగా ప్రశంసించారు. అట్లాంటా చరిత్రలోనే ఇటువంటి సహపంక్తి భోజనాలు ఇంత ఘనంగా జరగలేదని చెప్పారు. భోజనంలో 18 రకాల వెరైటీలు 1400 మందికి సమకూర్చారు. భోజనాల కార్యక్రమం సుమారుగా 3 గంటలు పట్టింది. అయినప్పటికీ ప్రతి ఒక్కరూ ఎంతో ఓపికగా చివరి వరకూ సహకారం అందించారు. బోర్డు సభ్యులకు, ఇ.సి., వాలంటీర్లకు ఈ కార్యక్రమం ప్రోత్సాహాన్ని, ఆనందకరమైన అనుభవాన్ని ఇచ్చింది.

సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానికంగా ఉండే 4 నుండి 40 సంవత్సరాలవారు పాల్గొన్నారు. భారత్ నుండి వచ్చిన నేపథ్యగాయకులు అనుదీప్, లిప్సికా ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధమైన జానపద, ఆధునాతనమైన మరియు సినీగీతాలు డ్యాన్సులతో కార్యక్రమం అదిరింది. పూజారి గారు ఫణి కుమార్ చేత పంచాంగ శ్రవణం,



కార్యక్రమం ప్రారంభమైంది. ఇండియా నుండి వచ్చిన యాంకర్ రవి కార్యక్రమాన్ని తారాస్థాయికి తీసుకువెళ్ళాడు.

ఉగాది సహపంక్తి భోజనాలు గొప్ప అనుభూతినిచ్చాయి. సనాతన సాంప్రదాయం మరొక్కసారి గుర్తుకు వచ్చింది. టీం సభ్యులు

మన్మథనామ సంవత్సరంలో రాబోయే కాలంలో జరిగే రాశి ఫలితాలను అద్భుతంగా చెప్పారు.

కార్యక్రమాలను స్థానిక స్కూలు విద్యార్థులు అద్భుతంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులు అందరూ అభినందించారు. శ్రీ దత్త రాఘు ఫైన్



ఆర్ట్స్ వారి మేధసూక్తం, శ్రీదేవి దాదితోట టీం వారి సాంప్రదాయనృత్యం, హేమా శిల్పా డ్యాన్స్ బృందం, పందెంకోళ్ళు, గడ్డమడుగు నీలిమ సభ్యుల సాంప్రదాయబద్ధమై నృత్యం ఫ్యూజిన్ డ్యాన్సు ప్రేక్షకులను ఆకట్టుకొన్నాయి.

స్పోర్ట్స్ సెక్రటరి తాడికొండ మనోజ్ ఈ మధ్యనే జరిగిన తామా వాలీబాల్ లీగ్ గురించి మట్లాడారు. దీనికి డ్రిల్ సర్వీస్ మరియు పెప్పర్స్ రెస్టారెంట్ వారు విజేతలకు ప్రధమంగా, ద్వితీయంగా వచ్చిన వారికి ట్రోఫీలు అందజేశారు.

ఇ.సి. మరియు బోర్డు సభ్యులందరూ కలసి ప్రముఖ నటి కమలినీ ముఖర్జి గారిని ఘనంగా సన్మానించారు. కమలినీ ముఖర్జి తనను అమెరికాకు ఆహ్వానించినందుకు చాలా ఆనందపడ్డారు. అమెరికాలో జరుగుచున్న సాంప్రదాయ వేడుకలను చూచి అబ్బురపడ్డారు. ఆమె ప్రేక్షకుల గురించి, స్త్రీ శక్తి గురించి వివరించారు. 'శక్తి రైజింగ్' కి గొప్ప సపోర్టు (చేయూత) ఇవ్వాల్సిందిగా కోరారు.

ఇ.సి. సభ్యులు, బోర్డు సభ్యులందరూ కలసి యాంకర్ రవి, గాయనీ గాయకులు అనుదీప్, లిప్సికాను ఘనంగా సన్మానించారు. ప్రత్యేకంగా వేడుక నిర్వాహకులు సజ్జ సురేష్ స్కైలాండ్ బిజినెస్ సెంటర్ ను అభినందించారు. అలాగనే బైట్ గ్రాఫిక్స్ ఈవెంట్స్ కొల్లిపర ప్రశాంత్ గారిని లైట్స్, ఆడియో మరియు వీడియో నిర్వాహకులు ముసునూరు



సతీష్ గారిని, చాలా రుచికరమైన, శుచికరమైన బంతి భోజనాలు అందించిన శ్రీ కృష్ణా విలాస్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. వ్యాసరచన పోటీలో పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. లాటరీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందజేశారు. తామా గుర్తింపు కార్డు అందరికి పంచారు. కార్డులు ఎన్నుకున్నవారందరికి ఇ-మెయిల్ అడ్రస్‌లు కూడా ఇచ్చారు.



ఈ కార్యక్రమం ఇంత అద్భుతంగా జరగటానికి కారకులైన వారందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ క్రింది పేర్కొన్నవారే ఇంతటి ఘన విజయానికి కారకులు. వారు ఎవరంటే అనూరాధ సోమేసుల, అరవింద్ పోలస, అరుణ్ బొజ్జ, అరుణ్ పోలిశెట్టి, అశోక్, అవినాష్ గోగినేని, బాలనారాయణ మద్దా, భానుమూర్తి రమల, చంద్రశేఖర్ సోమేసుల, హరి ఛారుగండ్ల, హర్ష పులికొండ, జైపాయి కాసర్ల, కరుణ్ రెడ్డి, కిరణ్ తిరుమాని, కిషోర్ దేవరపల్లి, కిషోర్ గారంశెట్టి, కృష్ణ ముసునూరి, లోవా రామిశెట్టి, మాధవి అల్లాడి, మనోహర్ కాసెట్టి, మెహర్దత్ కనిగిరి, నరేష్ చిప్పళ్ళ, నరేష్ తాటికొండ, పవన్ పూసర్ల, ఫణి అడుసుమల్లి, ప్రదీప్‌రెడ్డి, ప్రసాద్ అడపా, ప్రవీణ్ బొప్పన, ప్రవీణ్ గజ్జెల, రాజేష్ అల్లగిండల, రాజేష్ తాడికమల్లా, రాకేష్ పటేల్, రామ్ భవ్య, రామ్ ప్రకాష్ గూడూరి, రవి కరి, రవీంద్ర సేన, సాన్వీత సజ్జా, సాహితీ బొద్దిరెడ్డి, సాయిరామ్ సూపరపనేని, సమీక్ష బొద్దిరెడ్డి, శశికళ కమ్మరి, శంకర్ విట్టా, సతీష్ బచ్చు, సత్య బొమ్మిశెట్టి, శోభ కాటేపల్లి, శివ చిటికేశి, శ్రీధర్ పొబ్బాల, శ్రీకాంత్ కరి, శ్రీకాంత్ యాతం, శ్రీనివాస్ గుంటక, శ్రీనివాస్ కుక్కడపు, శ్రీనివాస్ నన్నపనేని, శ్రీనివాస్ ఉప్పు, శ్రీనివాసులు కృష్ణప్ప, సులోచన రామల, సునీత గుండ, సురేంద్ర చాటకొండు, సురేష్ సజ్జా, సురేష్ వొలం, సుశ్మిత యాతం, తుష్మా చెరుకూరి, ఉమా సాకేత్ గొర్రెపాటి, వంశీ కనమర్లపూడి, వంశీ పూసర్ల, వెంకటాద్రి పోట్లూరి, విజయ్ పిన్నపు, వినోద్‌కుమార్ జాట్లింగ్, సురేంద్ర చాటకొండు, రమేష్ తాళ్ళూరు, మాధవ్ మట్టా, వెంకి గద్దె, మురళిబొడ్డు, ప్రియ బలుసు, క్రాంతికుమార్‌రెడ్డి బుదిద్ద, రామ్ బన్డిరెడ్డి, మనోజ్ తాటికొండ, రాజు మందపాటి, రాజేష్ జంపాల, నాగేశ్వరరావు దొడ్డాక, దేవానంద్ కొండూరు, సుధాకర్ వల్లూరిపల్లి, విజయ్ కొత్తపల్లి, వెంకట్ అడుసుమల్లి, క్రృష్ణ బొజ్జ, సుబ్బారావు మద్దాళి, రామ్ మద్ది, మహేష్ పవార్, వినయ్ మద్దినేని.

వైస్‌ప్రెసిడెంట్ శ్రీ మీసాల వెంకట్ గారు ఈ కార్యక్రమాన్ని వందన సమర్పణతో ముగించారు.






































IF YOU ARE LOOKING FOR A **TRUSTED ADVISOR**,
AN **EXPERT NEGOTIATOR**, AND A **GOOD FACILITATOR** IN YOUR REAL ESTATE NEEDS,
**THEN LOOK NO FURTHER**,
WE ARE JUST A PHONE CALL OR EMAIL AWAY.



Sekhar Thadiparthi

# Sekhars Realty

(404)-808-9978 / (678)-761-0875

SekharsRealty@gmail.com

www.sekhasrealty.com



Lavanya Battula

# మన బడి – ఈస్టర్ ఎగ్ హంట్

సిలికానాంధ్ర మనబడి తెలుగు తరగతులు తామా వారి సహకారంతో కమ్మింగ్ నగరంలోని లైఫ్ లైన్ చర్చిలో జరుగుతున్నాయి. క్రీస్తు పునరుద్దాన దినాన్ని పురస్కరించుకొని చర్చి వారు మార్చి 28న ఈస్టర్ ఎగ్ హంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనబడి విద్యార్థినీ విద్యార్థులు, తామా కార్యవర్గ సభ్యులు మరియు సిలికానాంధ్ర కార్యనిర్వహణాధికారి పాల్గొన్నారు.

ఆరోజు తరగతుల తరువాత పిల్లలందరూ కూడా ఎంతో ఉత్సాహంగా ఎగ్ హంట్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా చర్చివారు ప్రాంగణం లో దాచినటువంటి కాన్డీస్‌తో నింపిన ఈస్టర్ ఎగ్స్‌ను పిల్లలు వెతికి సేకరించారు. ఆ తర్వాత ఆడిటోరియంలో ఈస్టర్ ప్రాముఖ్యతని తెలుపుతూ వీడియో ప్రదర్శన జరిగింది. అలాగే పిల్లలు ఈస్టర్ పాట పాడారు. పాల్గొన్న వారిని ఉద్దేశించి ముందుగా సిలికానాంధ్ర తరుపున విజయ్ రావిల్ల గారు చర్చి వారికి ముఖ్యంగా పాస్టర్ సంజీవ్ కటికాల గారికి తరగతుల నిర్వహణకి సహాయం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. తదుపరి తామా నుంచి నగేష్ దొడ్డాక గారు మాట్లాడుతూ తామా కార్యక్రమాల గురించి వివరించారు. సంజీవ్ గారు లైఫ్ చర్చిలో జరిగే కార్యక్రమాల గురించి మరియు క్రీస్తు ప్రేమను గురించి తెలియపరచి అందరికీ దేవుని దీవెనల కొరకు ప్రార్థించారు. చర్చి వారు రాఫుల్ ద్వారా పాల్గొన్న వారందరికీ ఉపాధ్యాయుల చేత మరియు తల్లిదండ్రుల చేత బహుమతులు అందించారు. స్నాక్స్‌తో ఆ రోజు కార్యక్రమం ముగిసింది. తామా మరియు సిలికానాంధ్ర వారు అందించిన సహకారానికి సంజీవ్ గారు కృతజ్ఞతలు తెలియజేసారు. శ్రీమతి సూసన్‌పుల్ల గారు ఈ కార్యక్రమం అంతటికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.










# TAMA Immigration Seminar on EAD to H4 Dependents




Yet another Business Networking Seminar was organized successfully by TAMA on Sunday 12 April. Focus of this seminar was to help Spouses of H1B who are eligible for an EAD under the new Executive Decision Taken by the President few weeks ago. Well-known Attorney Manujanth Gokare, **Gokare Law Firm** along with Shilpa Gokare gave the audience a presentation covering Eligibility Criteria and the Steps to Followed in the process. Summary of the eligibility is:

**This rule applies to H-4 spouses who meet the following conditions:**

**1.** H-4 spouse must be on approved H-4 status or must have filed change of status request to H-4 (concurrent filing of I-539 [form for change of status to H-4] and I-765 form for EAD is allowed);

AND

**2.** H-1B spouse must have an approved I-140;

OR

**3.** H-1B spouse must have extended H-1B status beyond 6 years based on a PERM or I-140 filed and pending status for 365 days (commonly referred to as "7th year extension" or "106a extension").

Q & A session that followed the presentation opened up several related topics. Several curious participants got answers to questions related to their personal situation.

Sri Manjunath and Shilpa Gokare were recognized with a plaque for spending their Sunday evening to share this knowledge of information helpful to the community. Rajesh



Jampala, Chairman of the Board and Vinay Maddineni President of EC spoke about TAMA on going initiatives and projects. Nagesh Doddaka, Secretary of BoD, Murali Boddu Literary Secretary, Venky Gadde Education secretary helped Viju Chiluveru, former Director of the Board in organizing this Seminar.

Board Member Devanand Kondur helped out with the audio visual setup for the event. Mahesh Pawar, Ram Maddi and several members of BoD and EC were present to greet the Speaker and helping the participants. **Those having questions about this topics or any other matter concerning immigration may contact Gokare Law Firm by visiting their website gokarelaw.com**

Earlier in March, TAMA organized a Seminar on Tax saving. This topic attracted the highest attendance in the last three years. On the request of several participants a sequel to this topic 'Tax Savings' is being planned. Watch our newsletter for updates.

TAMA thanks all our sponsors for their continuous encouragement in organizing such events. We would also like to thank Sridhar Vakiti, Kishore Tatikonda for covering this event.













***Diwali Wishes from***

eiS

Reporting • BI • Solutions

www.eistech.com

3067 Peachtree Industrial Blvd, Duluth GA 30097

---

splash

on-demand business intelligence

Multiple Data Sources + Any Device + One Framework

www.splashbi.com

*As EiS Technologies Company*

3079 Peachtree Industrial Blvd, Duluth GA 30097

# అలరించిన అట్లాంటా తెలుగు మాట్లాట పోటీలు

మే 17న అట్లాంటాలో తెలుగు వికాసం వెల్లివిరిసింది. అట్లాంటా తెలుగు సంఘం (తామా) సారథ్యంలో సిలికానాంధ్ర మనబడి తెలుగు మాట్లాట పోటీలలో 60కి పైగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు పదాలను సరైన అక్షరాలతో వ్రాయడాన్ని పరీక్షించే 'పదరంగం', వివిధ విభాగాలలో తెలుగు భాషా విషయ పరిజ్ఞానాన్ని పరీక్షించే 'తిరకాటం' మరియు తెలుగులో స్పష్టంగా మాట్లాడడాన్ని పరీక్షించే 'ఒక నిమిషం మాత్రమే (ఒనిమా)' లాంటి పోటీలు జరిగాయి.

మొట్టమొదటిసారిగా అట్లాంటా ప్రాంతీయ పోటీలలో మూడు వర్గాల విజేతలు జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు. మనబడి విద్యార్థులతో పాటు, అట్లాంటా పరిసర ప్రాంతాల నుండి 20 మందికి పైగా చిన్నారులు తెలుగు భాషా ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. అత్యధికంగా 5 నుండి 7 సంవత్సరాలలో వున్న పిల్లలు కూడా 'బుడతల' వయో వర్గంలో పోటాపోటీగా నిలిచారు.

ఈ పోటీలకు ముఖ్య నిర్వాహకులైన తామా విద్యా కార్యదర్శి గద్దె వెంకి, తామా అధ్యక్షులు మద్దినేని వినయ్ గార్లు మాట్లాడుతూ, మూడు సంవత్సరాల క్రిందట 34 మందితో మొదలైన మనబడి తరగతులు తామా ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతూ, 2014-15 విద్యాసంవత్సరానికి 110 మందికి పైగా చేరటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ రోజు బాలబాలికల ఉత్సాహాన్ని చూసి, తెలుగు భాష ఔన్నత్యాన్ని పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను మరెన్నో అట్లాంటా ప్రజల ముందుకు తీసుకువస్తామని చెప్పారు. ఇదే ఉత్సాహంతో రాబోయే విద్యా సంవత్సరంలో మరొక ప్రదేశంలో (డన్వుడి) లో కూడా తరగతులు మొదలు పెడుతున్నామని ప్రకటించారు. ఈ సంవత్సరం అట్లాంటా ప్రాంతీయ పోటీలలో గెలిచిన ఉద్దండులు తప్పక జాతీయ పోటీలలో రాణిస్తారని మా విశ్వాసం అని అన్నారు.



సిలికానాంధ్ర అట్లాంటా ప్రాంతీయ సమన్వయకర్త రావిళ్ళ విజయ్ మాట్లాడుతూ 'తెలుగు మాట్లాట పోటీలు పిల్లలకు నచ్చిన ఆటల ద్వారా వారికి మన భాషపై మక్కువను, ఆసక్తిని పెంచగలవు. నలుగురు తెలుగు పిల్లలు కలిస్తే సరదాగా ఆడుకునేందుకు అనువైన తెలుగు ఆటలను తెలుగు మాట్లాట ద్వారా అందిస్తున్నాము అని అన్నారు. విచ్చేసిన పెద్దలకి, వారి పిల్లలని మనబడిలో చేర్చి ప్రోత్సహించాలని కోరారు. మనబడి మరియు తెలుగు మాట్లాట గురించి మరిన్ని వివరాలకు tama.org/manabadi లో చూడవచ్చు.

**ఈ పోటీలలో గెలుపొందిన బాలబాలికల వివరాలు :**

బుడతలు (5-9 సంవత్సరాల వయసు)

పదరంగం : (1) కసవరాజు తన్మయ్ (2) కేసనశెట్టి ఆద్య,

తిరకాటం : (1) కొల్లా మనస్వి (2) కొల్లా మన్విత్,

ఒనిమా : (1) నాగరాజు జయలాస్య (2) ఆలపాటి అలేఖ్య

సిసింద్రీలు (10-13 సంవత్సరాల వయసు) :

పదరంగం : (1) ఘంటసాల శ్రీవైష్ణవి (2) కొత్తపల్లి ప్రణతి,

తిరకాటం : (1) ఘంటసాల శ్రీ వైష్ణవి, (2) ఉయ్యూరు వైష్ణవి,

ఒనిమా : (1) ఘంటసాల శ్రీ వైష్ణవి (2) అగిశెట్టి అక్షధ

చిరుతలు (14-16 సం॥లు వయసు) :

పదరంగం : (1) ఘంటసాల మానస,

తిరకాటం : (1) ఘంటసాల మానప (2) కొక్కిరాల నిఖత,

ఒనిమా : (1) ఘంటసాల మానస

బుడతల పదరంగంలో కసవరాజు తన్మయ్, బుడతల తిరకాటంలో కొల్లా మనస్వి మరియు సిసింద్రీల తిరకాటంలో ఘంటసాల శ్రీ వైష్ణవి సెప్టెంబర్ లో డల్లాస్ నగరంలో జరగబోయే జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారు.

ఈ కార్యక్రమాలకు మద్దాలి సుబ్బారావు, చుండూరి రాజశేఖర్, జూజల సుష్మ, వజ్రాల రామకృష్ణ, బొజ్జా కృష్ణ, క్రొత్తపల్లి శ్రీనివాస్, కంచనపల్లి సుచేత, అన్నే భారతి, దేవరపల్లి కిషోర్, ధూళిపూడి సురేష్, జొన్నలగడ్డ యశ్వంత్, కొత్త కృష్ణ, తడికమళ్ళ రాజేష్, నర్రా ఉపేంద్ర, బలుసు ప్రియ, మద్దిర, బొడ్డు మురళి, జంపాల రాజేష్, రావిళ్ళ విజయ్, దొడ్డాక నగేష్, కొండూరి దేవానంద్, మహేష్ పవార్, మీసాల వెంకట్, మద్దినేని భరత్, మద్దినేని వినయ్, గద్దె వెంకి ఇంకా అనేక మంది భాషా సైనికులు కృషి చేశారు.

ఈవెంట్ స్పాన్సర్ ఐ.డి.ఆర్.ఐ.ఎల్. సర్వీసెస్ వారికి తామా కార్యవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే స్కైలాండ్ బిజినెస్ సెంటర్‌లో మాట్లాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించిన వారి అధినేత సజ్జా సురేష్ గారికి అందరి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని తమ కెమెరాలో అందంగా పొందుపరిచిన ముదిగొండ కిరణ్ గారికి, కొత్త కృష్ణ గారికి ధన్యవాదాలు తెలిపారు.

సిలికానాంధ్ర మనబడి ఉనికితో ప్రవాసంలో తెలుగుపై మమకారం, ఆసక్తి ఇంకా మరెంతో పెంపొందాలని ఈ కార్యక్రమాలకు హాజరైన అనేక మంది పిల్లల తల్లిదండ్రులు, తెలుగువారు ఆకాంక్షించారు.








# విమానం ఎక్కాకా... [ఇరవై ఒక్క ఏళ్ళ క్రితం]

**– డొక్కా ఫణి**

ఒక విమానం నేలమీంచి ఆకాశంలోకి ఎగిరినప్పుడు ఎంత వేదన పడుతుంది! నేలతో తనకున్న సహజమైన బంధాలని తెంచుకోవడానికి విశ్వ ప్రయత్నం చేస్తుంది విమానం. తన గుండెల్లో నిప్పు రగుల్చుకుని, "మేము కదలము" అని మొరాయించే చక్రాల కాళ్ళని పెకిలించుకుని, నడక మొదలెట్టి, అంతలోనే పరుగు పెడుతుంది. వేగం పెరిగే కొద్దీ ఒక్కొక్క వేరు బంధమూ తెగిపోతుంది. ఆశ్చర్యం, ఎన్నడూ తెగవు అనుకున్న బంధాలన్నీ ఒక్కొక్కటిగా తెగిపోతాయి.

అమ్మా నాన్నలూ, బంధువులూ, స్నేహితులూ, ప్రేమలూ, పరిచయాలూ, నవ్వులూ, జ్ఞాపకాలూ, అన్నీ, అన్నీ పునాదులతో సహా తెగిపోతాయి, చెట్టు అమాంతం ఆకాశంలోకి ఎగిరిపోతుంది. విమానం వెనక్కి తిరిగి చూడదు. చూస్తే ఎగరలేదు. అలా చూసిన మరుక్షణాన కిందకు పడిపోయి, తెగిన వేళ్ళని తిరిగి అతికించుకోవాలని విచ్చి ప్రయత్నం చేస్తూ, క్షతగాత్రుడైన అభిమన్యుడిలా అక్కడే మిగిలిపోతుంది.



అందుకే, విమానం ఒక సారి ఎగిరాక గమ్యం వైపే దూసుకుపోతుంది. దానికి జ్ఞాపకాలు వుండవు. వున్నా మనకు తెలియవు. కానీ దానిలోన కూర్చున్న నాకు మాత్రం అంతా జ్ఞాపకమే. అన్నీ గుర్తే.

మారిపోయిన వ్యవస్థ 'నీకు ఆలిండియా ఎంట్రన్సులో 17వ ర్యాంకు వచ్చినా నువ్వు ప్రైవేటు కాలేజీలోనే డబ్బులు కట్టి చదువుకోవాలి. మొదటి ఏడు సీట్లకే మేం చదువు చెబుతాం...' అని అంతకు రెండేళ్ళ క్రితమే చనువుగా హెచ్చరించింది. మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న వ్యక్తికి న్యాయబద్ధంగా రావలసిన ప్రమోషను ఒక పుష్కరం ఆలస్యంగా, రిటైర్మెంటు గుమ్మంలో ఉన్నప్పుడు వస్తుంది. అతనికన్నా జూనియర్లు, తక్కువ అర్హత కలవారు అంతా అప్పటికే గొప్ప గొప్ప అధికారులైపోయి, పెద్ద హోదాలో వుంటారు. కారణం అడిగితే ఏ నేల అయినా ఏమి చెబుతుంది?

పుట్టుక, మధ్యతరగతి స్థాయి జీవితమూ, ఈ రెండూ మార్చుకోవడం ఎవరి తరం? చదువుకైనా, ఉద్యోగానికైనా, పదోన్నతికైనా 'పుట్టుక, ఆర్థిక స్థోమతలు' ప్రాతిపదికలుగా నిలుస్తున్న చోట, ఏ నందన వనపారిజాత వృక్షమైనా ఏదో ఒకనాడు ఎండిపోవలసిందే. 'నీ పుట్టుకనీ, నీ ఆర్థిక స్థాయినీ నువ్వు మార్చుకోలేవు. మనుగడ కోసం, ఈ సమాజంతో, వ్యవస్థతో నిత్యం ఘర్షణ పడలేవు. వెళ్ళి మరో నేలని నమ్ముకో, అమ్మగా చెబుతున్నాను కన్నా' అని మాతృభూమి నిస్సహాయంగా దీవించి పంపింది. ఎక్కడ వున్నా, తన కొడుకు తనింత తిని, నలుగురికీ పెట్టగలిగి, సుఖంగా వుండాలనే కోరుకుంటుంది. బిడ్డ సుఖం కోసం తన ప్రేమను త్యాగం చేస్తుంది తల్లి.

మేమంతా అపర కర్ణులం. అమెరికా పెట్టెల పొత్తిళ్ళలో పెట్టబడి, అమ్మ చేత సున్నితంగా సముద్రంలో వదిలివేయబడ్డ వాళ్ళం. పాండవులెవరో, కౌరవులెవరో తెలియని ప్రపంచమనే కురుక్షేత్రంలో, ధర్మపోరాటం చేస్తున్న సామాన్యమైన మనుషులం.

విమానం హైదరాబాదు వదిలేసింది. ఆ చీకట్లో 'శ్రీను' ఎగిరిపోయాడు. అయినవాళ్ళంతా పడుకున్న వేళ. ఆ నిశీథిలో 'ఫణి'

వెళ్ళిపోయాడు. భవిష్యత్తు ఎలా వుంటుందోనని బెంగపడుతూ, తనలాగా వెళ్ళిపోవాలనీ, త్వరలోనే తామూ వెళ్ళిపోతామనీ కలలుగంటూ నిద్దరోతున్న నేస్తాలని వదిలేసి, ఫణి వెళ్ళిపోయాడు. అందరి ఆశీస్సులనీ, రెండు దశాబ్దాల జ్ఞాపకాలనీ, మరెన్నో చింతలనీ, బెంగనీ మోసుకుంటూ, చేతులూపే అమ్మా, నాన్నల, బంధువుల, నేస్తాల కేసి, ఒక్కసారి, ఒక్కసారంటే ఒక్కసారి గిరుక్కున తిరిగి చూసే ధైర్యం లేక, గబగబా విమానమెక్కేసిన ఫణి వెళ్ళిపోతున్నాడు.

అప్రయత్నంగానే కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. పక్కన కూర్చున్న అతను చూడకుండా కళ్ళు తుడుచుకున్నాను. కాసేపు కిటికీలోంచి బయటకి చూసాను. భవిష్యత్తనే చీకటిలో అవకాశాలనే తారలు అక్కడక్కడా మెరుస్తూ కనబడ్డాయి. ఆ తారల వెలుగుని కళ్ళలో నింపుకుని కాస్త స్థిమిత పడ్డాను. ఆకలివేసింది. ఇంతలో ఎయిర్ హోస్టెస్ వచ్చి కాఫీ కావాలా అని అడిగింది. 'లేదు, ఎక్కేప్పుడు తాగాను, చాక్లెట్లు ఉన్నాయా' అని అడిగాను. ఆమె నవ్వి వెళ్ళిపోయింది. మొదటిసారి విమానం ఎక్కడం కదా, అదో కొత్త అనుభవం.

అసలు విమానం గురించి నాకు తెలిసినదల్లా, ఐదో క్లాసులోని పాఠం వల్లనే. అతనెవరో ఐదో క్లాసు చదివే కుర్రాడు తన విమాన ప్రయాణం గురించి అందంగా చెబుతాడు ఆ పాఠంలో. ఎయిర్ హోస్టెస్లంటే నెత్తికి రిబ్బన్లు కట్టుకున్న, సౌండ్ ఆఫ్ మ్యూజిక్ సినిమాలోని కథా నాయికలాంటి అప్సరసలు అనుకునేవాణ్ణి. ప్రతి ఐదు నిముషాలకి ఒక సారి వచ్చి మనకి ఏ చాక్లెట్లు కావాలో, ఏ ఐస్క్రీమ్లు కావాలో అడిగి, తెచ్చి, బుజ్జగించి తినిపిస్తారనిపించింది, ఆ పాఠం చదివాక. తరువాత తొమ్మిదో క్లాసులో వున్నప్పుడు నాన్నగారు నన్నూ, అన్ననీ, తమ్ముణ్ణి బేగంపేట విమానాశ్రయానికి తీసుకెళ్ళారు. దగ్గరగా ఎగిరేపెద్ద విమానాన్ని చూపించి 'ఒరేయ్ పిల్లలూ, జీవితంలో బాగా చదువుకొని, కష్టపడి సాధన చేస్తే, మీ అంతట మీరే హాయిగా విమానాలు ఎక్కి విదేశాలు వెళ్ళి సుఖంగా వుండగలరు. మీకిక్కడి సంగతి తెలియదు. చిన్న పిల్లలు, ఇక్కడి పరిస్థితులు రాను రాను మనకి ఎంతో ప్రతికూలంగా తయారవుతున్నాయి. అనుభవంతో చెబుతున్నాను' అన్నారు కళ్ళజోడు తుడుచుకుంటూ. ఆ మాటల్లో మాకు కొన్ని అర్థమయ్యాయి. కొన్ని కాలేదు. మాకు మనసుకు నాటుకున్నదల్లా 'కష్టపడి చదువుకోవాలి, అప్పుడు విమానం ఎక్కొచ్చు' అని. చదువుకున్నాము. ఎక్కాము.

ఎందుకో నవ్వొచ్చింది. సరే ఇటు పక్క కూర్చున్న అతనితో మాట కలిపాను. విమానం ఇరుకుగా వుందనీ, అస్సలు బాగులేదని, సర్వీసు అసలు బాగులేదని, అందుకే మన విమానం సంస్థలన్నీ నష్టాలలో వున్నాయనీ ఏవేవో చెప్పాను. అతను అన్నీ నవ్వుతూ విన్నాడు. చక్కగా కబుర్లు చెప్పాడు. బొంబాయిలో దిగేముందు చెప్పాడు, వాళ్ళ నాన్నగారు అదే విమాన సంస్థలో పనిచేస్తారని. నాకు 'అయ్యో, తెలుసుకోకుండా మాట్లాడేసానే' అనిపించింది. అతను 'ఫరవాలేదు, నిజమే చెప్పారు' అన్నట్లుగా నవ్వేసి వెళ్ళిపోయాడు. సరే పెట్టెలన్నీ మళ్ళా తీసుకుని, ఇచ్చి, తిమ్మరెక్కేసిన బుర్రతో, అలసిపోయిన మనసుతో అమెరికా విమానమెక్కేసాను.

ఏదో పెట్టారు, ఏదో తిన్నాను, ఎన్నో గంటలు ప్రయాణం చేసాను. మధ్యలో ఎక్కడో దిగింది. ఎగిరింది. అతి భయంగా ఇమ్మిగ్రేషను, కస్టంస్ ఫారాలు నింపాను. వచ్చి న్యూయార్కులో వాలాను. ఇమ్మిగ్రేషను పూర్తయింది. వాడు ఎక్కడ తిరిగి వెళ్ళిపొమ్మంటాడో, చచ్చి ప్రయాణం చేసొచ్చాం, కనీసం ఓ రోజన్నా విశ్రాంతి తీసుకున్నాక, ఆనక వాడు పొమ్మన్నా పర్లేదు, అనుకుంటూ బెరుకు బెరుకుగా నడిచాను. పెట్టెలు తీసుకునేచోట పోలీసుల్నీ, వాళ్ళ పక్కనే వున్న కుక్కలనీ చూసి వణికిపోయాను. ఈ లెఖ్ఖన నేను తెచ్చుకున్న అండర్వేర్లు, బనీనులూ తప్ప మిగిలినవన్నీ ఇక్కడే చెత్తకుప్పలో పడేస్తారని అనిపించింది.

ఎలాగోలా అన్నీ ట్రాలీమీద వేసి, అక్కడ వున్న పోలీసువాడికి కస్టం ఫారాలు ఇచ్చేసి ముందుకు కదిలాను భయంగా. ఎవరూ వెనక్కి పిలవలేదు. ఎవ్వరూ ఏ పెట్టే తెరవలేదు. నాకు అనుమానం వచ్చింది. అందరూ బైటికెళ్ళిపోతున్నారు. టాక్సీలు కనిపిస్తున్నాయి. బహుశా నేను తప్పు దారిలో వచ్చేసానేమో అని ట్రాలీ ప్రక్కన పెట్టి, వెనక్కి వెళ్ళి ఓ పోలీసుని అడిగాను 'ఇక్కడ కస్టమ్స్ ఆఫీసర్లుండరా' అని. వాడు కాఫీ తాగుతూ, నవ్వుతూ అడిగాడు 'నేనెవరనుకున్నావు' అని. నేనూ భయం భయంగా నవ్వేసి, 'మరి నా కస్టమ్స్ పూర్తయ్యాయా' అని అడిగాను అనుమానంగా, 'వెళ్ళిరా' అన్నాడు వాడు నవ్వుతూ చెయ్యూపుతూ. సరే, 'బ్రతికాన్రా బాబూ, అమ్మా, నాన్నకి దూరంగా వచ్చేసాను, ఆవకాయ కూడా లేకపోతే ఎట్లా అని బెంగెట్టుకుచచ్చాను ఇంతసేపూ' అనుకుని, అలా అలా తోసుకుంటూ ఆ మజిలీలో నేను ఎక్కవలసిన చివరి విమానం, 'ట్రాన్స్ వెస్ట్' వారిదనుకుంటా, ఆ విమానం టెర్మినల్కి ఒచ్చేసాను.

తిండి గింజలకోసం వెతుక్కుంటూ ఎగిరిపోయిన పక్షులు సాయంత్రానికి గూటికి చేరతాయి. అవి అనాగరికమైనవి. నాగరీకులమైన మనం ఎక్కడినించో ఎగురుతాం. మరెక్కడో వాలతాం. మనుషులు ఎగిరిపోయినా మనసులు చెట్టుకొమ్మ మీది గూటిలో వుండిపోతాయి. పిల్లలు లేని గూడు నైనా ముసలి గువ్వల జంట కాపాడుకుంటూనే ఉంటుంది, చిత్రంగా.

జ్ఞాపకాలు మనిషికి నిజమైన నేస్తాలు. బాధించే జ్ఞాపకం ఏదీ వుండదు. కొన్ని జ్ఞాపకాలు నవ్వించి సుఖపెడతాయి, కొన్ని ఏడిపించి సుఖపెడతాయి.

ఇరవై ఒక్క ఏళ్ళు. అక్షరాలా. న్యూయార్కులో దిగి లోకల్ టెర్మినల్‌కి వచ్చి, అన్నకి కలెక్ట్ కాల్ చేసి మాట్లాడి, ఆనక విమానమెక్కి అట్లాంటాలో దిగాను. అన్న జాక్సన్విల్ నించి అట్లాంటాకి వచ్చి సరిగ్గా వారం. నీలం రంగు హోండా ఎకార్డు కొన్నాడు. భాను కురుగంటి అనే ఫ్రెండుతో కలిసి ఎయిర్‌పోర్టుకి వచ్చాడు. అతనిది తెల్ల హోండా ఎకార్డు. డోరవిల్ లోని మార్నింగ్ సైడ్ విలేజ్ అపార్ట్‌మెంట్స్‌నుకుంటా. అక్కడ దిగాము. మరునాడు మేరియాట్టాకు మారాము.

ఒక వింత ప్రపంచంలోకి అడుగుపెట్టినట్టుండేది. కార్పెట్ వాసన, ఏ ఇంటిలోకెళ్ళినా అదేదో విదేశీ వాసన. కడుపులో తిప్పేసేది. ఎవ్వరూ పరిచయం లేని ప్రపంచంలో అన్న ఒక్కడే ఆలంబన. అన్న ఆఫీసుకెళిపోతే, ఎవరో నన్ను ఎత్తుకుపోతున్నట్లు, ఒంటరితనమే రాక్షసుడు నన్ను జ్ఞాపకాలనే శూలాలతో పొడిచి చిత్రవధ చేస్తున్నట్టు ఏవేవో చింతలు.

నలుగురు మనుషులతో కలిసి బతికిన వాడిని, ఒంటరితనమంటే ఎంతో భయపడిన వాడిని, కేవలం అద్దాల కిటికీలోంచి పార్కింగ్ లాట్‌లోకి అన్న కారు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూసి చూసి బెంగ పెట్టుకున్నాను. అయినా మొదటి వారం తిప్పిన చోటు తిప్పకుండా, తినిపించిన చోట తినిపించకుండా తిప్పి, తినిపించి, అన్నీ మర్చిపోయేట్టు చేసాడు అన్న. వారం కాగానే మెంఫీస్‌కి ప్రయాణం. అక్కడ ఉన్నది ఒకే సెమెస్టరయినా అదో వింత ప్రపంచం.

వారంలో, నెలలో, ఏడాదిలో, రెండేళ్ళలో, ఐదేళ్ళలో, పదేళ్ళలో తిరిగి వెళిపోదామనుకున్న వాడిని నేను, నేను వేసుకున్న సంకెళ్ళని నేనే తెంచుకోలేను. ఇప్పుడు ఆ సంకెళ్ళే సుఖమనిపిస్తున్నాయి. నేను వెళ్ళలేని ప్రపంచాన్ని నాలోనే, నా వద్దనే సృష్టించుకునే ప్రయత్నం చేస్తూ, అనుక్షణం అపర విరించినౌతున్నాను.




# "DELTA - TAMA" CRICKET TOURNAMENT



On a bright and sunny day, on the 23rd of May, 2015, TAMA conducted **"Delta - TAMA" cricket tournament** at the North Park in Alpharetta. 12 teams participated in the tournament which was successfully conducted under the leadership of Manoj Tatikonda, TAMA sports secretary.

The day started with the teams being drawn into 4 leagues with each team playing with the other teams within the league. Weekend warriors participated with great gusto in the league phase. We saw highly competitive matches as well as some fun filled matches in this phase. All matches were 10 over per side with 9



participants on each side. We saw some big hits as well as some excellent bowling, running and fielding.



The semifinalists were selected based on the records in the league phase. Paramount GA Tigers and FutureTech Lions played the first semifinals between the winners of group 1 and group 2. This match was a nail biter and was won by Paramount GA Tigers with one ball to spare.

In group 4 three teams were tied with 1 win each, the winner was picked based on the run rate. However the team with the highest run rate could not continue and hence the team from group 3 received a walkover in the semifinals.

The final was held between **Paramount GA Tigers** and **Serenity Kakatiya Broncos**. Both the teams showed their dedication to the game fighting the bright sun in the high scoring final. Paramount GA Tigers dominated the most of the time in the finals and Serenity Kakatiya Kings were not able to keep the momentum they had in middle of their batting innings. The trophy was presented by Bharat Maddineni Vice President of Delta Information Systems to **Paramount GA Tigers**. **Special thanks to Srinivas Vemulapalli and Srinivasa Duddempudi from Vibha for helping TAMA with cricket equipment.**

TAMA provided refreshments, hydration and lunch to all the participants in the event. Many volunteers helped out during the event. TAMA would like to thank Ramu Parupalii, Sharath Thadishetti, Srinivasulu Krishnappa, Jitesh Dundas, Vikas Sharma, Rajesh Thadikamalla, Swaminathan Annamalai, Venkata Ravi Kumar Pasupuleti and Bharath Maddineni who volunteered for the event. Audio was provided by DJ Dev. Photography covered by Kishore Tatikonda. Mahesh Pawar, Venkat Meesala, Vinay Maddineni, Devanand Kondur, Venkatapathi Raju Mandapati, Venkateswara Rao Gadde, Sri Harsha Yerneni and Nageswara Rao Doddaka from TAMA played a crucial role for making this event a great success.




17 Years of Excellence in IT Services
INFORMATION SYSTEMS, INC
17 Years of Excellence in IT Services
JUST DO IT
SERENITY INFOTECH
THOSE WHO DON'T KNOW HISTORY ARE DESTINED TO DELETE IT.
17 Years of Excellence in IT Services
SAINYAM
SAINYAM
SAINYAM
SAINYAM

**Taste of India**

Service . Food . Experience

3070 Windward Plaza
Alpharetta, GA 30005
Ph: 678-242-0155
Email: party@tasteofindiaus.com
www.tasteofindiaus.com

**Fusion of India**

Perimeter Mall Food Court
4400 Ashford Dunwoody Rd
Atranta, GA 30346
Ph: 470-375-8334
www.fusionofindia.com



**Two Banquet Halls upto 400 people capacity**

**South & North Indian**

**Veg & Non-Veg**

**Daily Buffet Lunch**

**& Dinner Menu**



**Catering Deliveries are available up to 200 miles radius**

**We cater for Banquets, weddings, birthdays, House warming and all other ceremonies at our spacious banquet halls or a location of your choice**

# "Dhim TANA Competitions"




Telugu Association of North America (**TANA**) in association with Telugu Association of Metro Atlanta (**TAMA**) and TV9 organized a unique singing, dancing and beauty pageant "Dhim TANA Competitions" on Sunday May 31ST, 2015 at Casablanca Event Hall. Despite short notice about the competitions, 40 plus highly talented youth and adults of greater Atlanta area participated with vigor and passion in all categories. Winners of these competitions will be invited to participate in the finals at TANA National Conference(July 2 – 4) in Detroit .














It was a memorable day for all the kids, beautiful girls and parents of our community who took part in this exciting competitions. The contestants rocked the stage in the categories that included solo singing, group dancing, Miss Teen TANA, Miss TANA and Mrs. TANA.

The magical afternoon started with welcome note by Mrs. Madhavi Korrapati in a beautifully decorated auditorium that was packed with enthusiastic guests and cheerful supporters. Sri.Anjaiah Chowdary Lavu welcomed the audience and started with lighting the deepam, followed by song by Ms.Shanti.

Emcee, Madhavi Korrapati and Manasa Ghantasala conducted the singing and dance competitions impeccably. The pageant was a feast to the eyes with breathtaking ramp walks, mind blowing personality displays and jaw dropping intellectual answers to the judge’s’ questions by all the inspiring beauties. The highlight of the pageant was the Talent show round where all the kids showed their talent and




each performed unique and outstanding performances. Rashmi's Transition from a song to dance thrilled the audience and had huge applause for showcasing her talent in a unique way. Anchor Mrs. Madhavi Korrapati with her timely entertainment and witticisms delivered with elan kept the tempo of the evening on a continuous rise. Mesmerizing moments of the evening were skillfully captured by Kishore Thatikonda through his photographs. And DJ Dev's lighting and sound brought life to the ambience.

Panel of judges for singing category were accomplished musicians Ms Shanthi , Mr. Phani Dokka ,Ms. Prasuna Vempaty and Janardhan Pannela.





Classical/film dancing judging by Malathi Nagabhairava and beauty pageant were judged by a panel of very creative and talented and successful people Mr.Madhu Kota, Anil Jagarlamudi, Kinnera Para, Dr.Padma Nadella, Dr. Jaya Vallabhaneni . Georgia DhimTana competitions live coverage was provided by TV9.

TAMA President, Mr Vinay Maddineni expressed gratitude to TANA President Mohan Nannapaneni for bringing DhimTANA competitions to Atlanta, Georgia and also talked about the various activities conducted by TAMA. He also thanked TANA Executive Committee and Board members Madhu Tata, Anjaiah Chowdary Lavu, Srinivas Lavu, Gautham Gurram, Purna Veerapaneni and Anil Yalamanchili. He also thanked TV9 team for the support extended towards the event.

Special guest for the evening, Miss India USA 2014 Pranathi Ganagaraju, graciously crowned Miss Teen TANA Winner.

Another special guest for singing was Meghana Pothukuchi, who is the national winner of the singing competition Paadutha Theeyaga ,USA 2014. She mesmerized the audience with her singing. Mrs.Madhavi Korrapati and Sohini Ayinala graciously crowned Miss TANA and Mrs TANA the pageant winners.

Indian women are physically resilient, mentally strong and fortified by culture and spirituality. This pageant is really a test in all areas and Georgia girls and women excelled in each round.

TANA 2015 Secretary Madhu Tata gave an inspiring speech about TANA events and the purpose of beauty pageants and other competitions in our community.

Beautiful evening culminated with a vote of thanks by Mr. Purna Veerapaneni and Anil Yelamanchili, who thanked the co-sponsors TAMA Team members and extended special thanks and appreciation to TANA for promoting and supporting DhimTANA competitions in Georgia area. They also thanked and appreciated the efforts of all its volunteers, office bearers, executive committee and audience for making this event a grand success.

This event was a great collaborative effort between TANA Atlanta Team and TAMA Team, Bharat Maddineni, Madhu Tata, Anjaiah Chowdary Lavu, Purna Veerapaneni, Anil Yelamanchili and Devanand Kondur, Krishna Bojja, Manoj Tatikonda, Nagesh Doddaka, Rajesh Jampala, Rajesh Yallabandi, Sudhakar Vallurupalli, Subbarao Maddali, Venkat Meesala, Venkateswara Rao Gadde, Vinay Maddineni.





# InfoSmart Training

**One Point Learning Center & IT Job Placements**

## COMPUTER TRAINING/JOBS OPT/FRESH GRADUATES & CARREER CHANGE



### TRAININGS OFFERED:

• Big Data(Hadoop) • Salesforce • Microsoft/Java/Oracle/SAP • BOBJ/Business Analyst(IT) • QA • PL SQL• Websphere/ Webmethods • IBM-Related Technologies

**JOBS AVAILABLE: Fresh Graduates/OPT Students/ People looking for IT career/Career Change**

## Tel: 678-949-2351

Email: mail@infosmarttech.com
Visit us: www.infosmarttech.com



# అట్లాంటాలో అలరించిన అవధాన సామ్రాట్ మేడసాని సాహితీ సదస్సు

2015 జూన్ 28 ఆదివారం తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (తామా) వారు అట్లాంటాలోని కాసాబ్లాంకా బాంక్వెట్ హాల్‌లో అవధాన సామ్రాట్ డాక్టర్ మేడసాని మోహన్ గారితో ఒక రసవత్తరమైన సాహితీ గోష్ఠిని ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు సుమారు 120 మంది రసజ్ఞులైన సాహితీ బంధువులు విచ్చేసారు. ఇండియా నుండి పిల్లలని చూడడానికి సెలవులలో అమెరికా వచ్చిన, తెలుగుభాషపై ఎంతో ప్రేమ ఉన్న తల్లిదండ్రులు, మైత్రి సంస్థ సభ్యులు, అట్లాంటా లోని సాహిత్యాభిమానులతో సభ కిటకిటలాడింది.

ఫణి డొక్కా ఆలపించిన ప్రార్థనా పద్యంతో సభ ప్రారంభమైంది. పిమ్మట శ్రీ విజ్జు చిలువేరు గారు స్వాగత వచనాలు పలికారు. తరువాత డాక్టర్ మాధవ్ దుర్భా గారు అవధాన సామ్రాట్టు, పంచ సహస్రావధాని డాక్టర్ మేడసాని మోహన్ గారిని పరిచయం చేస్తూ, 2003 లోనూ, 2011 లోనూ అట్లాంటాలో అవధానిగారు చేసిన అవధానాలను ప్రస్తావించి వారి గొప్పదనాన్ని అందరికీ క్లుప్తంగా వివరించారు. పిమ్మట తామా ప్రెసిడెంటు శ్రీ వినయ్ మద్దినేని గారు, ఇతర కార్యవర్గ సభ్యులు, శ్రీ పిన్నమనేని కృష్ణమోహన్ గారు, శ్రీ విజు చిలువేరు గారు అందరూ అవధానిగారిని సాదరంగా వేదికమీదకు ఆహ్వానించారు. అవధానిగారు సభకు నమస్కరించి, చక్కటి పద్యంతో తన ప్రసంగం ప్రారంభించారు. భారతములో ఉన్నది ప్రపంచము అంతటా ఉన్నది. భారతములో లేనిది మరెక్కడా లేదు, మహాభారతము ధర్మశాస్త్రమని చెబుతూ, రామాయణము మనము ఏమి చేయాలో చెబుతుంది, భారతము మనము ఏమి చెయ్యకూడదో చెబుతుంది అని చెప్పారు. మహాభారతంలో స్త్రీ పాత్రలు అనే అంశం పై ఒక గొప్ప ప్రసంగం



చేసారు. అవధానిగారి పాండిత్యానికీ, లోతైన అవగాహనకీ అందరూ జోహారులర్పించారు. దేవయాని, శర్మిష్ఠల పాత్ర స్వభావాలను తెలిపారు. పిమ్మట గాంధారి, కుంతి, ద్రౌపది, సత్యవతి, శకుంతల మొదలైన పాత్రల గురించి లోతైన విశ్లేషణ చేసారు. ఈ అంశానికి కేటాయించిన గంట సమయాన్ని చక్కగా ఉపయోగించుకుని ఎన్నెన్నో ఆసక్తికరమైన అంశాలను ప్రస్తావించారు.

వృషపర్వ మహారాజు కుమార్తె శర్మిష్ఠ. రాజగురువు శుక్రాచార్యుని కుమార్తె దేవయాని. ఒక రోజు శర్మిష్ఠ తనచెలికత్తెలతో, దేవయానితో జలకాలాడుతున్నప్పుడు, వారి వస్త్రాలు గాలికి దూరంగా కొట్టుకొని ఒక కుప్పలా పడ్డాయి. ఆ సందర్భంలో పొరపాటున శర్మిష్ఠ, దేవయాని యొక్క వస్త్రాలు ధరించింది. ఇది చూసిన దేవయాని అసూయతో రగిలిపోయి, శర్మిష్ఠతో పోట్లాడుతుంది. అప్పుడు ఆ కోపంలో శర్మిష్ఠ ఆమెను ఒక నూతిలో తోసేసి వెళ్ళిపోతుంది. అప్పుడు యయాతి మహారాజు ఆమెను కుడిచేయి అందించి రక్షిస్తాడు. దేవయాని యయాతిని పెండ్లాడుతుంది. తనను అవమాన పరచిన శర్మిష్ఠను అణిచివేయాలని పగ పడుతుంది. తండ్రియైన శుక్రాచార్యునికి విషయం తెలుస్తుంది. ఆయన వృషపర్వుని ఆస్థానం వదిలి వెళ్ళిపోతానని కోప్పడతారు. అప్పుడు వృషపర్వుడు బతిమాలి, మీరు ఏమి కోరినా చేయడానికి సిద్దంగా వున్నానని చెబుతాడు. అప్పుడు






దేవయాని శర్మిష్ఠను జీవితాంతం తనను దాసీగా రమ్మంటుంది. అలాగే వెడుతుంది శర్మిష్ఠ. ఇలా అసూయ, పగ, ద్వేషము ఎంతటి పరిణామాలకి దారితీస్తాయో వివరిస్తూ, ఆ స్త్రీ పాత్రలపై చక్కని వ్యాఖ్య చేసారు అవధానిగారు.

అలాగే గాంధారి యొక్క మనో వ్యాకులతను, తన బిడ్డలను మంచి మార్గాన నడపాలని ఆమె పడ్డ తపననూ వివరించారు అవధానిగారు. "ఆమె కృష్ణుణ్ణి శపించింది కదా" అని ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "అవును, కృష్ణుడు తలచుకుంటే యుద్ధం ఆపివుండేవాడని ఆమె భావించింది. ధర్మం ఎప్పుడూ అధర్మంపై గెలవాలి కాబట్టి, కృష్ణపరమాత్మ ధర్మం బోధించి, మిగిలినది వారి వారి విచక్షణకే వదిలిపెట్టాడు. అందుచేత తన కుమారులు అంతమవడానికి పరమాత్మను కూడా కారణంగా భావించి, ఆయన్ను శపించింది. అప్పటికే అవతార పరిసమాప్తికి సమయం ఆసన్నమవుతూండడంతో, పరమాత్మ కూడా ఆ శాపాన్ని ఆనందంగానే స్వీకరించాడు. పరమాత్మనే శపించగలిగినంత శక్తిని తనపాతివ్రత్యం ద్వారా, నిష్ఠ ద్వారా సంపాదించుకున్నది గాంధారి" అన్నారు అవధానిగారు. అలాగే విరాట పర్వంలో, మారు వేషాలలో వున్న ధర్మరాజు (కంకుభట్టు), ద్రౌపది (సైరంధ్రి) ల మధ్య సంవాదాన్ని చక్కగా వివరించారు. "నీ భర్తలు గంధర్వులన్నావు, మరి ఇలా రాజ సభలోకి వచ్చి రచ్చ చేయడం నీకు తగదు, నీవు ఇంత నటన చేయడం అనవసరం" అన్నాడట ధర్మరాజు. "అవును, నా భర్తలు గంధర్వులే. నటులు కూడా. ఒకరు జూదంలో కూడా దిట్ట. వారి సాన్నిహిత్యంలో నాకూ కొంత నటన అలవాటైంది" అంటూ నర్మగర్భంగా మాట్లాడి, తనబాధను, ఆక్రోశాన్ని చెప్పిన ధీరవనిత ద్రౌపది అని చక్కటి విశ్లేషణ చేసారు. అలాగే కుంతి, సత్యవతిల గురించి



చక్కగా చెప్పారు. చివరిగా శకుంతల మనో నిబ్బరాన్ని, ధైర్యాన్ని ప్రస్తావిస్తూ, తనను తిరస్కరించిన దుష్యంతుని కొలువులో, ఆ మహారాజుతో "రాజా, నీకు నేను గుర్తులేకపోతే లేకపోయింది. ఒక్కసారి నీ కుమారుడైన ఈ భరతుని ఆలింగనము చేసుకొని, శిరస్సు ఆఘ్రాణింపవయ్యా. నిజం నీకే తెలుస్తుంది" అన్నదనీ, అప్పుడు దుష్యంతుడు, భరతుని ఆలింగనం చేసుకొన్నాడనీ, అదే సమయంలో ఆకాశవాణి పలికిందనీ, అప్పుడు అతనికి అంతా గుర్తు వచ్చి, శకుంతలనూ, భరతుణ్ణీ అక్కున చేర్చుకొన్నాడనీ తెలిపారు. కష్టాలలో వున్నా ఎంతో ధైర్యంతో, సమయస్ఫూర్తితో శకుంతల వ్యవహరించిందనీ చెప్పారు.

పిమ్మట, విచ్చేసిన సాహితీ మిత్రులు ఈ అంశంపై అడిగిన ఎన్నో ప్రశ్నలకు సమాధానమిచ్చారు అవధాని గారు. దుర్భా రత్నమాంబ గారు సుధేష్ణపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ "సుధేష్ణ మంచి వనితయే. కానీ అతి బలవంతుడు, క్రూరుడు అయిన తన తమ్ముని దౌర్జన్యం ముందు తల వంచక తప్పిందికాదు ఆమెకు. అందుకే ఎంతో కాలం ద్రౌపదిని అతని కంట పడకుండా కాపాడింది. అతను ద్రౌపది వెంటపడుతూ వుంటే వద్దని వారించింది. ఆమె భర్తలు గంధర్వులని చెప్పి, నయానా, భయానా అతనికి బోధించింది. అతను ఆ మాటలు పెడచెవిన పెట్టాడు. అప్పుడు ఇంక విధిలేక ఆమెను మధుపాత్ర ఇచ్చి అతని వద్దకు పంపింది." అని వివరించాడు డాక్టర్ మేడసాని మోహన్‌గారు. మరొక శ్రోత "శ్రీకృష్ణుడు భగవద్గీతలో "దుర్యోధనాదులంతా ఎప్పుడు చనిపోయారు. నీవు కేవలం వారి శరీరాలను పడవెయ్యవలసింది" అని అర్జునుడికి చెబుతాడు. దీనిలో అర్థమేమిటి?" అని అడిగారు. అప్పుడు అవధాని గారు "దుర్యోధనాదులంతా దైవోపహతులు. పాంచాలిని నిండు సభలో అవమానించిన నాటికే వారి ఆయువు తీరిపోయింది. ఆనాటి నుంచి వారంతా కేవలము జీవచ్ఛవాల్లాగా బ్రతుకులీడుస్తున్నవారు. అర్జునుడు కేవలం నిమిత్త మాత్రంగా తనబాణాలతో వారి శరీరాన్ని పడగొడితే చాలు, వారప్పటికే ఎన్నడో చనిపోయినారు" అని చక్కగా వివరించారు. పిమ్మట తేనీటి విందు, అల్పాహార విందు జరిగింది. విరామ సమయంలో కుమారి కొముడూరు రశ్మి, కుమారి కొండూరు శ్రియ చక్కటి అన్నమాచార్యకీర్తనలు ఆలపించి, అందరినీ అలరించారు.

కార్యక్రమం రెండో భాగం అవధాని గారి "సంస్కృతాంధ్ర సాహిత్యాలలో హాస్యం, చమత్కారం" అనే గొప్ప ప్రసంగంతో ప్రారంభమైంది. కృష్ణదేవరాయల వారు ఒకసారి ప్రజా దర్బారు నిర్వహించారుట. అప్పుడు ఆయకొక ధర్మ సందేహము వచ్చిందట. ధర్మరాజు తమ్ములు గొప్పవారా, లేక రాముని తమ్ములు గొప్పవారా?



అని. అయితే ఆ సమయంలో అక్కడే ఉన్న దిగ్గజ కవులంతా ఆలోచించి, ఎటూ తేల్చుకోలేక, "బహుశా రాముని తమ్ములే గొప్పవారేమో" అన్నారుట సందిగ్ధంగా. అప్పుడు కృష్ణదేవరాయలవారు "నా దృష్టిలో ధర్మరాజు తమ్ములే గొప్పవారు. రాముని తమ్ములలో ఎవరూ రాముని కన్నా శక్తివంతమైనవారు కారు. వారు అన్నగారి ఆజ్ఞ పాటించారంటే ఆశ్చర్యం లేదు. కానీ ధర్మరాజు తమ్ములు జగజ్జేతలు. అతని కన్నా ఎంతో శక్తివంతమైనవారు. అయినా వారు అన్నగారి ఆజ్ఞకు లోబడి ప్రవర్తించారు. కాబట్టి నా మట్టుకు నాకు వారే గొప్పవారు" అన్నారుట. సభ చప్పట్లతో మారుమ్రోగింది.

ఇంతలో సభలో ఒక పౌరుడు తానేదో చెప్పదలుచుకున్నానని చెయ్యి ఎత్తాడట. రాయలు గారు చెప్పమన్నారు. అతను లేచి



“ప్రభువులకు ఈ జన్మలో కూడా పాండవ పక్షపాతం పోలేదు” అన్నాడట. తనను సాక్షాత్తూ కృష్ణ పరమాత్మతో పోల్చిన అతని చమత్కారానికి ఆశ్చర్యపోయారట రాయలువారు. అష్ట దిగ్గజ కవులు కూడా “ఇంత గొప్ప ఆలోచన మాకు రాలేదే” అని అనుకున్నారట. అప్పుడు రాయలవారు అతన్ని “అద్భుతం, నీకేమి కావాలో కోరుకో” అన్నారుట. అతను చేతులు జోడించి, తమకు సామంత రాజుగా ఉండాలని నా కోరిక” అన్నారుట. అతని చతురకు ఆశ్చర్యపడి అతనికి ఒక రాజ్యం అనుగ్రహించారట రాయలువారు. అలాగే రాయలవారు కంచిలోని వరద రాజస్వామి దర్శనానికి భార్య, పట్టపురాణి తిరుమలదేవితో వెళ్ళారుట. అక్కడి పూజారి ఆశువుగా ఒక పద్యం చెప్పారట. ఆ పద్యంలోని భావం “సాధారణంగా విష్ణుమూర్తి తనవక్షస్థలంలో లక్ష్మి వుండడం వల్ల ఎంతో ఆనందంగా ఉంటారు. కానీ ఈ రోజు తిరుమలదేవి మహారాణిని చూసి, అదే లక్ష్మి తన వక్షస్థలం వీడి వచ్చి ఎదురుగా నిలుచున్నదేమో అని ఆశ్చర్యపోతున్నారు” అని. ఈ పద్యం వినగానే అమితానందంతో రాయల వారు తన మెడలోని వజ్రాల హారాన్ని ఆ పూజారికి ఇచ్చారుట. చూసిన తిరుమలదేవి “మహారాజా, ఇన్నాళ్ళకు నా గురించి పద్యం చెప్పిన ఒక కవి కనిపించారు. మీరు వజ్రాల హారంతో సరిపెడితే కుదరదు. అతనికి అగ్రహారాలివ్వాలి” అన్నారట నవ్వుతూ. కృష్ణరాయలవారు సమ్మతించి, అతనికి అనేక అగ్రహారాలిచ్చారుట. అతను వక్షస్థలాచార్యుడుగా ప్రసిద్ధికెక్కాడట. మరొక సందర్భంలో ఒక గర్విష్ఠి అయిన పండితుడు రాయలవారి సభలో అష్టదిగ్గజాలను ఓడిస్తానని వచ్చాడట. అతన్ని రెండు రోజులు ఆతిథ్యం తీసుకోమన్నారు. పిమ్మట సభకు వచ్చి చర్చించవచ్చని చెప్పారు. అతను తన మేడపై పచార్లు చేస్తున్నాడు. అప్పుడు తెనాలి రామకృష్ణ ఒక రజకుని వేషంలో తన భార్యతో “నల్లీనదీ... గోపత్నీ..’ అంటూ ఒక చమత్కార పద్యం చెప్పి, మధ్యాహ్న భోజనానికి ఇది సిద్ధం చేయి” అన్నాడుట. ఆవిడ “ఓ, అలాగే” అని వెళ్ళిపోయిందట. ఇంక ఆ పండితుని ఆందోళనకు అంతులేదు. అతనికి ఆ పద్యంలో ఒక్కముక్క అర్థమైతే ఒట్టు. అసలు “నల్లి” అనే పేరుతో నదేలేదు. అలాగే గోపత్నీ అంటే ఆవుకు భార్య అని అర్థం. ఇలా అసలు ఏమాత్రమూ అర్థం పర్థం లేని పద్యం ఆ రజకుడు చెప్పడమేమిటి? అది విని అతని భార్య అర్థం చేసుకొని “సరే” అని వెళ్ళడమేమిటి? అ రాజ్యంలో రజకులే ఇంత మహాపండితులైతే ఇక అష్టదిగ్గజాల పాండిత్యం ఎలా ఉంటుందో, అని కంగారుపడి, అతను రాజసభకు వెళ్ళి “అయ్యా, నా గర్వం పూర్తిగా పోయింది. నా చపలత్వం నశించింది. నాకు చర్చా వద్దు, ఏమీ వద్దు, దయచేసి ఈ పద్యానికి అర్థం చెబితే నేను ఆనందంగా వెళిపోతాను” అన్నాడుట. అప్పుడు తెనాలి రామకృష్ణ లేచి “నల్లీ నది” అంటే నల్లేరు, గోపత్ని (ఆవు+ఆలు=ఆవాలు) అంటే ఆవాలు అంటూ చెప్పి, ఆకుతో పచ్చడి చేసి, ఆవాల పోపు పెట్టమన్నాను అని చెప్పాడుట నవ్వుతూ. ఇది విని సాహితీ సభ అంతా నవ్వులలో మునిగిపోయింది.

మరో ముచ్చట. కాళిదాస మహాకవికి శ్యామలాదేవి మాత ప్రత్యక్షమై “కవిర్దండిః కవిర్దండీ భవభూతిస్తు పండితః” (కవి అంటే దండి మహాకవే. పండితుడు అంటే భవభూతి యే.) అన్నదట. ఇది విన్న కాళిదాసుకు విపరీతమైన కోపం వచ్చి “కోహం రండే” (ఓ రండా, మరయితే నేనెవరే?) అన్నాడట. అప్పుడాతల్లి నవ్వుతూ “త్వమేవాహం త్వమేవాహం న సంశయః” (నాయనా నువ్వేనేను, నువ్వేనేను, ఇందులో సందేహం లేదు) అన్నదట. ఇలా సాహిత్యంలో ఎన్నో చమత్కార అంశాలు ఉటంకించారు అవధాని గారు. శ్రీనాథ మహాకవి గురించి చెబుతూ ఆయన దేశాటన చేస్తూ, సింగ భూపాలుని కొలువులో చెప్పిన పద్యం చెప్పారు.

“సర్వజ్ఞ నామధేయుము
శర్వునకే రావు సింగ జనపాలునకే
యుర్విం జెల్లును దక్కొరు
సర్వజ్ఞుండనుట కుక్క సామజ మనుటే”

దీనిపై పై అర్థం ఏమిటంటే “సర్వజ్ఞుడు అనే పేరు శివునికి, ఈ భూమిమీద మీకూ మాత్రమే చెల్లుతుంది మహారాజా. మరెవ్వరికీ చెల్లదు. ఇంకోరెవరికైనా సర్వజ్ఞుడు అంటే కుక్కని ఏనుగన్నట్టే” అని. ఇది విన్న సింగ భూపాలుడు శ్రీనాథుణ్ణి ఘనంగా సన్మానించాడట. సరే, దేశాటన పూర్తై రెడ్డి రాజుల వద్దకు వచ్చాడుట. వారు అడిగారట “ఇదేమిటి స్వామీ, మీరు ఇలా పరాయి రాజుని పొగడడం భావ్యమా?”

అని. అప్పుడు శ్రీనాధుడు నవ్వుతూ "అయ్యా నేను చెప్పిన పద్యం వారికి అర్థం కాలేదు. నేను చెప్పిన పద్యానికి అర్థం ఇది. సర్వజ్ఞుడు అనే పేరు ఒక్క శివునికే చెల్లుతుంది. సింగ భూపాలునికి ఏ భూమి మీద చెల్లుతుంది? (చెల్లదు అని భావము). శివుడు తప్ప ఇంకొకరిని సర్వజ్ఞుడు అనడం కుక్కని ఏనుగుతో పోల్చినట్టే వుంటుంది. అదే నా పద్యంలోని అంతరార్థం. వారిని తిట్టాను నేను. అయినా వారు అది పొగడ్త అనుకుని సన్మానించి పంపించారు" అన్నాడట. ఇలా ఎన్నో ఎన్నో విషయాలు వివరిస్తూ ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసారు డాక్టర్ మేడసాని మోహన్ గారు. పిమ్మట శ్రోతలు అడిగిన ప్రశ్నలకు ఎంతో సరసమైన సమాధానాలు చెప్పారు అవధాని గారు. "అయ్యా కృష్ణుడు, ద్రౌపది నల్లగా ఉంటారు కదా. మరి సినిమాలలో వారిని అందంగా చూపిస్తారెందుకు" అని అడిగారు డాక్టర్ దేవానంద్ కొండూరు గారు. అవధాని గారు నవ్వుతూ "నాయనా, అలా చూపించకపోతే సినిమా ఎవరూ చూడరు. సినిమాలో వ్యాపార ధోరణి కూడా ఉన్నది. వాళ్ళ డబ్బులు వాళ్ళకు తిరిగి రావాలి కదా, అందుచేతనే అన్నమయ్య చేత కూడా యుగళగీతాలు పాడించాల్సి వస్తుంది" అన్నారు నవ్వుతూ.

అలాగే మరొక శ్రోత "అయ్యా, కృష్ణుడు భగవద్గీత చెప్పిన సమయంలో, మిగతా వాళ్ళంతా ఏం చేసారు?" అని అడిగారు. అవధాని గారు నవ్వుతూ "అయ్యా, ఈ సందేహము నా హైస్కూలు రోజుల్లో నాకూ వచ్చింది. తరువాత నాకే అవగతమైంది. నేను ఒక సారి ఆశువుగా ఒక గంటలో ఆరు వందల కంద పద్యాలు చెప్పాను. నేను ఆరువందల పద్యాలు అంత వేగంగా చెప్పగా లేనిది, పరమాత్మ సుమారు ఏడు వందల శ్లోకాలు చెప్పడానికి ఎంత సమయం తీసుకుంటాడు? అతి వేగంగా ఆయన చెప్పడం, ఈయన ఆకళింపు చేసుకోవడం రెండూ జరిగి వుంటాయి. ఇది స్వానుభవం కాబట్టి, సాధ్యపడే విషయమే" అన్నారు.

ఇలా సుమారు మూడు గంటల పాటు ఎంతో ఆనందంగా సభ జరిగింది. పిమ్మట ఇండియా నుంచి వచ్చిన ప్రముఖ రచయిత శ్రీ చిలువేరు రఘురాం గారు తాను రచించిన పుస్తకాన్ని అవధానిగారికి బహూకరించారు. తామా సంస్థ వారు అవధాని గారిని దుశ్శాలువతో, జ్ఞాపికతో సన్మానించారు. తామా ఉపాధ్యక్షులు శ్రీ వెంకట్ మీసాల గారి వందన సమర్పణతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.


ALPHA FAMILY MEDICINE
ENHANCING LIFE & EXCELLING IN CARE

FAMILY & GERIATRIC MEDICINE
678-619-1974

- Shyla Reddy, MD - Founder/President
- Over 15 years of experience
- Board Certified in Family Medicine
- Board Certified in Geriatric Medicine
- Fellowship from Emory University



WALK-INS WELCOME!
SAME DAY APPOINTMENTS!
ACCEPTING NEW PATIENTS!

We provide comprehensive and continuous primary care for all ages including:

- Acute medical problems
- Chronic medical conditions
- Family Planning
- Disease prevention
- Physicals & well visits
- Health promotion
- Minor surgeries
- Immunizations
- General gynecologic care
- Elder care & home visits

480 N. Main Street
Suite 202
Alpharetta, GA 30009
info@alphafammed.com
www.alphafammed.com



# మూవీ మొఘల్
# డా॥ దగ్గుబాటి రామానాయుడు

డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు తెలుగు సినిమా నటుడు, ప్రముఖ నిర్మాత మరియు భారత పార్లమెంటు మాజీ సభ్యుడు. ఒకే వ్యక్తి శతాధిక చిత్రాలను నిర్మించి, ప్రపంచ రికార్డు సృష్టించిన నిర్మాతగా డి. రామానాయుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించాడు. మూవీ మొఘల్‌గా ఈయన్ని అభివర్ణిస్తారు. అంతటితో ఆగకుండా నిర్మాతగా ఆయన కొనసాగుతూ వర్ధమాన నిర్మాతలకు స్ఫూర్తిగా నిలిచాడాయన. అంతేగాక తన సంపాదనలో ప్రధానభాగం సినిమా రంగానికే వెచ్చిస్తూ, స్టూడియో, ల్యాబ్, రికార్డింగ్ సదుపాయాలు, డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్, పోస్టర్స్ ప్రింటింగ్, గ్రాఫిక్ యూనిట్‌తో సహా సినిమా నిర్మాణానికి సంబంధించిన అన్ని సదుపాయాలను సమకూర్చడంతో పాటు పార్లమెంటు సభ్యునిగానూ రాణించాడు. ఇతను 1999లో బాపట్ల నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికయ్యాడు. 2004లో అదే స్థానం నుండి పోటీచేసి ఓడిపోయాడు. సెప్టెంబర్ 9, 2010న భారత ప్రభుత్వం నాయుడికి దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారము ప్రకటించింది. 2015 ఫిబ్రవరి 18న హైదరాబాద్‌లో కాన్సర్ వ్యాధితో బాధపడుతూ మరణించాడు.



## వ్యక్తిగతజీవితం :

దగ్గుబాటి రామానాయుడు 1936వ సం॥ జూన్6వ తేదీన ప్రకాశం జిల్లా కారంచేడులో ఒక రైతు కుటుంబంలో జన్మించాడు. తండ్రి వెంకటేశ్వర్లు, రామానాయుడికి ఒక అక్క మరియు చెల్లెలు. మూడేళ్ళ వయసులోనే తల్లి చనిపోయింది. పినతల్లి వద్ద గారాబంగా పెరిగాడు. ఒంగోలులోని డాక్టరు బి.బి.ఎల్.సూర్యనారాయణ అనే బంధువు ఇంట్లో ఉంటూ ఎస్సెస్సెల్సీ దాకా విద్యాభ్యాసం చేశాడు. సూర్యనారాయణను చూశాక తానూ ఒక డాక్టరు కావాలని కలలు కనేవాడు. బడి లేనప్పుడు కాంపౌండరు అవతారం ఎత్తేవాడు. విజయవాడలో లయోలా కాలేజి ఏర్పాటు కోసం రెండు లక్షల చందాలు వసూలు చేసినందుకు కృతజ్ఞతగా క్రైస్తవ మిషనరీలు మద్రాసులోని ఆంధ్రా లయోలా కాలేజిలో సీటుకొరకు సాయం చేశారు. ఎప్పుడూ కాలేజిలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో మరియు కబడ్డీ మైదానంలోనే కనిపించేవాడు. మొదటి సంవత్సరం పరీక్షలు తప్పడంతో, తండ్రి తీసుకొచ్చి చీరాల కళాశాలలో చేర్పించాడు. ఇక్కడ కాలేజి రాజకీయాలు తోడయ్యాయి. రెండో సంవత్సరం పరీక్షలు కూడా తప్పాడు. రామానాయుడుకు మామ కూతురు రాజేశ్వరితో పెళ్ళి జరిగింది. పెళ్ళయిపోగానే ఆస్థి పంచివ్వమని తండ్రిని అడిగాడు కానీ తండ్రి మాట కాదనలేక మొదటి కొడుకు సురేష్ పుట్టేదాకా ఆస్థి విభజన వాయిదా పడింది. ఆ తర్వాత, వందెకరాల పొలంతో సొంత సేద్యం మొదలుపెట్టాడు. వీరికి సురేష్, వెంకటేష్ ఇద్దరు కొడుకులు. పెద్ద కొడుకు పేరు మీద సురేష్ ప్రొడక్షన్స్ స్థాపించాడు.

## సినిమా జీవితం

కారంచేడులో నమ్మినబంటు షూటింగ్‌లో ఎడ్లపందెం దృశ్యం చిత్రీకరణ జరిగేటప్పుడు, రామానాయుడు ఓ సీన్లో నటించాడు, హుషారుగా అటు ఇటు తిరుగుతుండగా సినిమా వాళ్ళ దృష్టిని ఆకర్షించాడు. తిరిగి వెళ్తున్నప్పుడు మీరు సినిమాల్లోకి ఎందుకు రాకూడదు? అని అక్కినేని అడిగితే, పూరు, వ్యవసాయం తప్పించి మరో ఆలోచన లేదని బదులు ఇచ్చాడు. ఇష్టం లేకున్నా రైసుమిల్లు వ్యాపారం మొదలుపెట్టాడు. ఓ రోజు హఠాత్తుగా సేల్స్ టాక్స్ వాళ్ళు వచ్చి, బిల్లులు రాయడం లేదంటూ రెండు లక్షల



రూపాయలు జరిమానా విధించారు. దీనితో ఆ వ్యాపారం మీద విరక్తి వచ్చేసింది. మిల్లు మూసివేసి, వూరు విడిచి చెన్నపట్నం చేరుకున్నాడు. మహాబలిపురం రోడ్డులో పొలం కొన్నాడు. కాలక్షేపానికి రోజు తోడల్లుడితో కలసి ఆంధ్ర కల్చరల్ అసోసియేషన్‌కు వెళ్ళేవాడు. అక్కడే సినిమా వాళ్ళతో పరిచయాలు అయ్యాయి. 'అనురాగం' చిత్ర నిర్మాతలు భాగస్వాములు కోసం ఎదురు చూస్తున్నారని కబురుపెట్టారు. రామానాయుడు తన తండ్రిని ఒప్పించి, దురలవాట్ల జోలికి వెళ్ళనని మాటిచ్చాడు. జి. రామినీడు దర్శకత్వంలో అనురాగం అనే చిత్రాన్ని నిర్మించి తొలి విజయాన్ని అందుకున్నారు. తన పెద్ద కుమారుడు సురేష్‌బాబు పేరున సురేష్ ప్రొడక్షన్స్ ప్రారంభించి 1964లో ఎన్టీఆర్ కథానాయకుడిగా 'రాముడు-భీముడు' చిత్రాన్ని నిర్మించి అఖండ విజయాన్ని అందుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు, ఆదుర్తి సుబ్బారావు, ఎస్వీరంగారావు, గుమ్మడి వెంకటేశ్వరరావులతో ఎక్కువ సమయాన్ని గడిపేవారు. ఈ పరిచయాలతోనే ఆయనకు నమ్మిన బంటు చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. సినీ నిర్మాణ రంగంలో అడుగు ముందుకే వేశారు. అయితే ఆ తర్వాత విపరీతంగా నష్టాల పాలైన ఆయన 1971లో ప్రేమనగర్ చిత్రాన్ని నిర్మించారు. ప్రేమనగర్ విడుదలై బాక్సాఫీసు వద్ద ఘనవిజయం సాధించింది. 21 మంది కొత్త దర్శకుల్ని, ఆరుగురు హీరోలను పరిచయం చేశారు.

## మరణం

చివరి సంవత్సరాల్లో క్యాన్సర్ వ్యాధితో బాధపడ్డ రామానాయుడు అదే వ్యాధి వల్ల 18 ఫిబ్రవరి 2015న హైదరాబాద్‌లో మరణించాడు. 2002-03 సమయంలో రామానాయుడికి ప్రొస్టేట్ గ్రంధి క్యాన్సర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించడంతో కొన్నాళ్ళపాటు అమెరికాలో వైద్యం చేయించుకున్నారు. 2015 సమయంలో మళ్ళీ సమస్య తలెత్తడంతో హైదరాబాద్, బెంగుళూరు నగరాల్లో వైద్యులు చికిత్స చేశారు. కానీ ఫలితం లేకపోవడంతో 15 ఫిబ్రవరి 2015న మరణించారు.



## పురస్కారాలు

### పౌర పురస్కారాలు

పద్మభూషణ్ - 2013

జాతీయ చలనచిత్ర పురస్కారాలు

ఉత్తమ జాతీయచలనచిత్ర పురస్కారం బెంగాలీ భాషలో - 1999

దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం - 2010

ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు (దక్షిణ భారతదేశం)

ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ తెలుగు సినిమాలు - జీవన తరంగాలు (1973)

ఫిల్మ్‌ఫేర్ ఉత్తమ తెలుగు సినిమాలు - సోగ్గాడు (1975లో నిర్మితము), అవార్డు ప్రదానం (1976)

అత్యధిక చిత్రాల నిర్మాతగా రామానాయుడు గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటుపొందారు.

1999లో బాపట్ల నుంచి తెదేపా తరుపున ఎంపీగా గెలుపొందారు.

2003లో బెస్ట్ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్నారు.

# VENSAI TECHNOLOGIES

www.vensaiinc.com

## Global Presence


2450 Atlanta Hwy
Suite #1002
Cumming, GA - 30040
Ph: (770) 888-4804
Fax:1-866-849-4057

9-29-19/A,Flat no.102,
Level-1,Waltair Heights,
Balaji Nagar
Visakhapatnam-500003.
AP. India

Office No. A-2, Level - 1,
Quadrant - 2, Cyber Towers,
Hi-Tech City, Madhapur,
Hyderabad. AP. India

# R4 - 37/A,
PO Box #120655,
SAIF Zone,
Sharjah – UAE.
Phone: +971 6 5252582 /




# ATA-TAMA VOLLEYBALL TOURNAMENT




The scorching Georgia heat provided an ideal setting for the scorching spikes of the participants in the **ATA-TAMA Volleyball tournament**. The tournament was spread over 2 weekends with the first round being conducted in the first weekend and the star and premier leagues in the final weekend.



Teams have been divided into three pools and each team played with all the other teams except teams in their pool. All teams participated with great gusto. Eight teams qualified for the final weekend with the top four teams competing in the premier league and the teams 5-8 competing in the star league.

The premier league finals was held between **Delta Volleybulls and Unicorn Alpharetta One**. The Delta Volleybulls easily took care of business and won in 2 sets. The Star league finals was between Megabytes and Atlanta Spikers and was won by the Atlanta Spikers.

Manoj Tatikonda, TAMA sports secretary ably conducted the event without any hitches. Sri Harsha Yerneni provided an advisory role and supported Manoj. TAMA provided sumptuous lunch on both





weekends as well as water and sports drinks to keep the players hydrated. **Karunakar Asireddy (ATA President Elect)** along with Atlanta ATA team members Raghu Banda, Nanda Chatla, Venkat Veeraneni presented the trophies to the winners.

Such events are not possible without the support of many volunteers. TAMA would like to thank Srinivasa Lavu, Bharat Maddineni, Devanand Kondur, Venkat Meesala, Mahesh Pawar, Ram Maddi, Venky Gadde, Subbarao Maddali, Sri Harsha Yerneni, Manoj Tatikonda, Nagesh Doddaka, Rajesh Tadikamalla, Rakesh Kunnath, Karunakar Boyanapally and many others for their help in conducting the event. TAMA would also like to thank Devanand Kondur for capturing and providing pictures of the event.







# అట్లాంటాలో అలరించిన తామా సాహితీ సదస్సు

జూలై 19, 2015 నాడు తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా (తామా) వారు అట్లాంటాలో ఒక సాహితీ సదస్సు నిర్వహించారు. ప్రముఖ ప్రవాసాంధ్ర భాషా సేవకులు, రచయిత శ్రీ స.వెం.రమేష్ గారు, ప్రముఖ రచయిత శ్రీ వి.చంద్రశేఖర రావు గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ప్రముఖ రచయిత, సంపాదకులు డాక్టర్ వేలూరి వెంకటేశ్వరరావు గారు ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ విజు చిలువేరు గారు కార్యక్రమాన్ని చక్కగా నడిపించారు. సుమారు 30 మంది సాహితీ మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



















శ్రీ చంద్రశేఖరరావు గారు 'నేటి తెలుగు కథ' అనే అంశం మీద ప్రసంగించారు. తెలుగు కథ స్వరూపము ఏవిధంగా మార్పు చెందుతూ వస్తూన్నదో, నేటి తరం రచయితలు ఎన్నో కొత్త అంశాలను కథల్లో ఇతివృత్తాలుగా ఎలా తీసుకుని కథలను పండిస్తున్నారో, సమకాలీన సాహిత్యంలో కథ యొక్క ప్రాధాన్యత ఏవిధంగా పెరిగిందో చక్కగా వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా వస్తూన్న 'కథ' కథా సంకలనాల సాహితీ సేవనూ, కృషినీ ప్రస్తావిస్తూ మూడు కథలను క్లుప్తంగా వివరించి, వాటిలోని కొత్తదనాన్నీ, శైలినీ తెలియజెప్పారు. పిమ్మట ప్రముఖ భాషా ప్రచారకులు, రచయిత శ్రీ స.వెం.రమేష్ గారు మాట్లాడారు. తమిళనాట 47 శాతం ఉన్న తెలుగువారు తమ భాషనూ అస్తిత్వాన్నీ నిలుపుకోవడానికి ఎంత కష్టపడుతున్నారో సోదాహరణంగా వివరించారు. కర్నాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో ఉన్న తెలుగువారు, తెలుగు రాయడం చదవడం నేర్చుకోలేకపోతున్నారు. వారికి ఏవిధమైన ప్రోత్సాహమూ లభింపకపోగా, ఎన్నో అడ్డంకులు ఎదురౌతున్నాయి అని వివరిస్తూ, తను కొన్ని వందల గ్రామాలలో, వేలాది పిల్లలకు తెలుగు నేర్పిస్తున్నానని తెలియజేసారు. ఈ బృహత్ ప్రాజెక్టులకు అయ్యే కనీస ఖర్చులు భరించడం కూడా కష్టమౌతోన్నదని తెలిపారు. వెంటనే స్థానిక తెలుగు సంఘాలలో కార్యకర్తగా, సభ్యునిగా ఎన్నో సేవలందించిన శ్రీ శ్రీని లావు గారు స్పందించి తొలి విడతగా 500 డాలర్ల విరాళాన్ని అందజేసారు. సభ చప్పట్లతో మారుమ్రోగింది. పిమ్మట అల్పాహారము, టీ అందించారు. తరువాత ప్రశ్నోత్తరాల కార్యక్రమం ఎంతో చక్కగా జరిగింది. తామా సాహితీ కార్యదర్శి శ్రీ మురళి బొడ్డు గారు మాట్లాడుతూ 'ప్రెసిడెంట్ శ్రీ వినయ్ మద్దినేని గారు భారతదేశం వెళ్ళారనీ, వారి ప్రోత్సాహంతో ఈనాడు ఈ సాహితీ సదస్సు నిర్వహిస్తున్నామనీ, తామా సంస్థ కూడా రమేష్ గారి భాషా సేవలో తప్పక సహాయ పడుతుందనీ, ఇక్కడి పిల్లలకు తెలుగు నేర్పించడానికి సిలికానాంధ్రా వారి మనబడి కార్యక్రమాన్ని తామా విజయవంతంగా నిర్వహిస్తోంది' అని తెలిపారు. చివరగా తామా ఉపాధ్యక్షులు శ్రీ వెంకట్ మీసాల గారు తమ వందన సమర్పణలో వచ్చిన సాహితీ మిత్రులకూ, శ్రీ విజు చిలువేరు గారికీ, శ్రీ మాధవ్ దుర్భా, ఫణి డొక్కా గార్లకూ, డాక్టర్ వేలూరి వెంకటేశ్వరరావు గారికి, ముఖ్య అతిథులకు హోస్టుగా వ్యవహరించిన సాహితీవేత్త శ్రీ సురేష్ కొలిచాల గారికి, విరాళమందించిన శ్రీ శ్రీని లావు గారికి, తామా కార్యవర్గ సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# VIRTUE GROUP

Operational Excellence - Conventional Wisdom

## With Virtue it is not a JOB, it's building a CAREER.



Since 2002, Virtue Group, an Atlanta based company is one of the leading companies in the IT industry. The company focuses on hiring and retaining good quality software professionals while providing services to FORTUNE 500 clients across the nation. Some of the major clients of the company include **CISCO, ACS, T-Mobile, Wal-Mart, UPS, FedEx, State Of Georgia, Bank Of The West, Centralized Showing Service, Purchasing Power, NTT Data** and *many more...*

### Significant achievements and accreditations

- Recognized by INC 5000 magazine as the fastest growing private companies in America in 2008, 2010, 2011 & 2012
- Ranked 9th in Atlanta and 55th in the South East Region by the Business Leader magazine among the Top 300 Small Businesses of the South in 2012

### Training and Placement

- Business Analysis
- Oracle & SQL Server Databases
- Java J2EE& .Net Programming
- Networking Security & Server Adminstration
- Dynamics CRM and Big Data/Hadoop

*and many more...*

ACCREDITED BUSINESS A+ **We are rated A+ by Better Business Bureau . The highest rating in this category .**

ATLANTA BUSINESS CHRONICLE **Atlanta's Top 25 Women owned Firms Ranked #22 in 2013 and 2012 , Atlanta Business Chronicle .**

### How Virtue group is different:

- Experience team of 30 in house employees.
- Success rate with immigration. Proud to say we have 98% success rate.
- Always ahead of the game.
  - Compliance with USCIS
  - Best response time.
- On time payroll
  - ADP payroll system
  - Transparency in the payroll.
- Technology domain expertise
- We built trustful relationship with employees

GSA Schedule | E-Verify | TOP 2011 BUSINESS | Inc. 5000 | Certified WBENC Women's Business Enterprise | ACCREDITED BUSINESS

**Call : 678-578-4555**
**Email : careers@virtuegroup.com**
**Web : www.virtuegroup.com**

**Virtue Group LLC,**
**5755 North Point Pkwy,**
**Ste# 85 Alpharetta, GA 30022**

# మనిషి బ్రతుకింతే

-విజు చిలువేరు

మా బాసుకు ఆఫీసులో కొంచెం వనేక్కువైందని అనిపించేసరికి 'అబ్బబ్బా వేకేషను తీసుకోక చాలా రోజులైందని' గబగబా క్రూజ్‌కు నాలుగు టిక్కెట్లు బుక్ చేస్తాడు. ఈ చిన్ని వేకేషనుకు కూడా సర్దుకోవలసిన వస్తువులు వందయితే, తీసుకోవలసిన జాగ్రత్తలు ఇంకో వంద.

ఈ మేల్లో వేకేషను మెసేజు, కుడిపక్క నేబరుకు న్యూస్ పేపరు తీసిపెట్టండి అని చెప్పడం, ఎడమపక్క నేబరుకు మొక్కలకు నీళ్ళు పెట్టమని బ్రతిమిలాడడం చూస్తుంటే ఎంత ముచ్చటేస్తుందో! తిరిగొచ్చాక మొక్కల మీద అన్ని కూరగాయలు లెక్క తప్పకుండా ఉన్నాయో లేవో చూసుకోవడం లాంటివి నా నోటితో చెబితే అస్సలు బాగుండదు.

నాలుగు రోజుల ఈ క్రూజుకు ఎనిమిది సూటుకేసులు పదహారు రోజులపాటు సర్ది, మా మేడమ్ని, ఇద్దరు పిల్లల్ని వ్యానులోకి తోసేసి, 90 మైళ్ళ స్పీడులో బయలుతేరుతాడు మా సారు. మరి ఆరు గంటల్లో జాక్సన్‌విల్లే చేరి, కారు పార్క్ చేసి, లగేజితో షిప్పులో లెగ్గెట్టకపోతే 1600 డాలర్లు బొక్కేగా మరి?

అవునూ, నన్ను పరిచయం చేసుకోకుండానే వాగేస్తున్ననేమిటి? నా పేరు రాక్సీ. నేనో కుక్కను. అదేదో మీ మనుషులు తిట్టుకుంటారే 'వాడో కుక్కని', 'కుక్కలాగా వాగుతున్నాడని', అలాంటి కుక్కను కాదండోయ్. అలాగని 'ఐ యామ్ ఎ 100% ఫెయిత్‌ఫుల్ డాగ్' అని చెప్పుకోవడం ఇష్టం లేదు నాకు. ఎనీవే, నైస్ టు మీట్ ఆల్ ఆఫ్ యు'.

మనవాళ్ళ క్రూజు షిప్పు కదిలిందని అనుకోని మనమూ సీను 2 లోకి ఎంటరవుదామా?

నా గురించి ఇంకాస్త... ప్రతిసారి మా వాళ్ళు ఏ ట్రిప్పు వేసినా నన్ను మాత్రం క్లాసు వన్ బోర్డింగులోనే పెట్టి వెళ్తారు. బర్కింగ్ హౌండ్ నా ఫేవరేట్ ప్లేసని ఎలా కనిపెట్టారో గాని 20 మైళ్ళు డ్రైవ్ చేసి నా కిష్టమైన జాగువార్ కార్లోనే తీసుకెళ్తారు. వెళ్ళినంతసేపు కారు వెనుక సీట్లో నించొని విండోలోంచి తొంగిచూస్తూ హాయిగా వెళ్తుంటే నా రాజభోగాన్ని చూసి జనాలు తట్టుకోలేరంటే నమ్మండి. నా బోర్డింగు ఫీజెంతో తెలుసా? చెవ్విటుపడేయండి... 159 డాలర్లు ఒక రోజుకి. అదేమిటో నేనంటే మా వాళ్ళకు పిచ్చి ప్రేమ.

ఈ బోర్డింగు లంచ్ బఫెలో ఆరు అపెటైజర్లు, 12 ఎంట్రీలు, నాలుగు డిసర్టులు ఉంటాయి. వింటూంటే మీకు నోరూర్తుంది కదండీ. గమనించానులెండి. నేను ఇక్కడ ఉన్నన్ని రోజులు స్పాట్ ఆన్ ట్రీట్‌మెంట్, డియోడరైజింగ్, ఇచ్చీ-స్కిన్ షాంపూయింగ్ లాంటి లగ్జరీ సర్వీసెస్ మీరెళ్ళే స్పాల్లో ఎక్కడ దొరుకుతాయండి? ఒకవేల ఉన్నా సెల్ఫ్ సర్వీసేగా. నాకైతే 24 గంటలు ఇద్దరు అటెండెంట్‌లు.

ఇహ సోషలైజింగ్ విషయానికొస్తే ఇక్కడున్నన్ని రోజులు



రకరకాల రిచ్ బ్రీడ్ కుక్కల్ని పరిచయం చేసుకొని కనెక్షన్స్ పెంచుకుంటూ, ఇదివరకప్పుడో కలిసిన కుక్కల్తో 'హాయ్ లాంగ్ టైం నో సీ' అనుకుంటూ కాలం గడిపేస్తారు. 4 గంటలకు స్నాక్ టైంలో మీ మనుషులురోజు పడే వింత వింత బాధల మీద జోకులేసుకుంటూ ఓ గంట గడిపేస్తాను. ఆరు కాగానే లైటుగా వాక్ చేసేసి, షవరు తీసుకొని తొందరగా డిన్నర్ ముగించేస్తాను. 8 గంటల నుండి 10 గంటల వరకు నా రూములో 'టాప్ డాగ్' ఛానెల్ చూడందే నిద్రపట్టదు మరి. ఇంటికెళ్తే కాలుమీద కాలేసుకొని 60" హెచ్‌డిటివిలో ఇలాంటి టాప్ క్లాస్ ప్రోగ్రామ్స్ చూసే అవకాశం ఎందుకుంటుంది. అస్తమానం ఆ మా టివి, టివి9, జీ

టివి ఛానెళ్ళలో చెత్త సీరియళ్ళు, న్యూస్ చూసి చూసి తల వాచిపోయింది. ఒకసారి డాక్టరు దగ్గరకు నన్ను తలనొప్పని తీసుకెళ్తే దూరం నుండే చూసి చెప్పాడు డాక్టరు మాస్టారు.. ఓ వారం పాటు తెలుగు ఛానళ్ళు కట్టేసి సియన్‌యన్, ఎఫ్‌ఒఎక్స్ లాంటి ఛానళ్ళు చూపించండి వీడికి, ఏ మందూ అక్కరలేదు.

అవునూ నాకు తెలియకడుగుతాను, మీ మనుషులు కొత్త వాళ్ళను పరిచయం చేసుకొని మాట్లాడిన 10 నిమిషాల్లో ఈమెయిల్ ఐడిలు, ఫోన్ నెంబర్లు లాంటివి మార్చుకోవడానికి సగం టైం అయిపోతుంది. మిగతా 5 నిమిషాల్లో నెక్స్ట్ యుయస్ ప్రెసిడెంట్ కాండిడేట్ గురించో లేదా తమిళనాడులో జయలలిత ఐపాడ్లు, చీరలు పంచిపెట్టి ఎలా చీఫ్ మినిస్టర్ అయిందో అన్న విషయాలే ఎక్కువ మాట్లాడుతారు. మా ఇంట్లో జరిగే ప్రతి పార్టీలో ఓ మూల కూర్చొని రీసెర్చి చేసి నేను గమనించిన విషయం ఏమిటంటే మనుషులు పనికిరాని సొల్లు కబుర్లు తప్ప వాళ్ళ పిల్లల గురించి, పిల్లుల గురించి మాట్లాడుకోరు. అదే ఏ అమెరికన్ పార్టీకి వెళ్ళినా మూడే టాపిక్స్ 'కుక్కకు, ఫుట్బాల్ లేదా వెదర్'

## సీన్-3 - నో కమర్షియల్ బ్రేక్

నేను మాట్లాడుతున్నంతసేపు నాకు తెలుగు ఇంగ్లీషు భాషలు ఇంత ఫ్లూయెంట్‌గా ఎలా వచ్చాయబ్బా అనే క్వశ్చన్ మార్క్ మీ ఫేస్‌లో ఇట్టే కనిపిస్తోంది. ఐ యామ్ యాన్ అమెరికన్ డాగ్. బోర్న్ యాన్ రైజ్డ్ ఇన్ యు.యస్. నన్ను పెంచుకుంటున్న వాళ్ళు దేశీలు. అందులో తెలుగువాళ్ళు. వీళ్ళు వాళ్ళ మాతృభాషను చాలా రకాలుగా, వింత, వింత ఏసెంట్‌లో మాట్లాడుతారని క్లోసుగా అబ్జర్వ్ చేసి తెలుసుకునే సరికి ఓ సంవత్సరం పట్టింది. 'నేను చెప్పింది నీకు సమజైతలేదు' అని మా సారూ ఓ పక్క, 'ఒక్కక్కసారి మీరేం మాట్లాడుతారో నాకు అర్థమై చావదు. నా బుర్ర తినేస్తున్నారండి' అని మా మేడం (వాళ్ళది లవ్ మ్యారేజి లెండి. అదో పెద్ద స్టోరి - తరువాత చెబుతాన్లెండి) ఇలా బోరు కొట్టినప్పుడు లైటుగా ఫైటు చేసుకుంటుంటే, అప్‌స్టైర్స్ రూములో నుండి పిల్లకాయలు బయటికొచ్చి 'స్టాపిట్. ఐ డోన్ట్ అండర్‌స్టాండ్ వాట్ యు గైస్ ఆర్ ఫైటింగ్ ఎబౌట్. కామ్ డౌన్. ఐ హేవ్ థింక్స్ టు డు అని అన్నప్పుడు నాకనిపిస్తుంటుంది. 'కుక్క బ్రతుకు ఎంత హాయండి. ఒకే భాష. రెండే అక్షరాలూ, పెద్ద 'భౌ', చిన్న 'భౌ'.

## 4వ సీను, భయపడకండి, చివరది కూడా!

ఎంతసేపు మనుషుల లైఫ్ స్టైల్ మీద నేను నెగటివ్ కామెంట్స్ చేస్తున్నానని మీరనుకుంటే మీరు పొరపాటు పడ్డట్టే. ప్రతి రోజు లేని పోని కొత్త టెన్షన్స్ ఎందుకు మరీ కొని తెచ్చిపెట్టుకుంటారనే నా బాధ.

మీకు ఒక్క కంప్యూటర్ సరిపోదా? డెస్క్ టాప్, లాప్ టాప్, ఐపాడ్.. ఇన్ని రకాల కంప్యూటర్లు ఎందుకండీ. అదే కాకుండా మూడు టీవిలు, నాలుగు కార్లు, అయిదు ఫోన్లు, ఆరు క్రెడిట్ కార్డులు.. ఏంటండి ఇదంతా. మరి ఇవన్నీ మేనేజ్ చేయడానికి 24 గంటలు ఎలా సరిపోతాయి?

అదలా ఉంచి, 'వర్క్‌లో జాన్ గాణ్ని మూన్నెళ్ళకే మనజర్ని చేసారు. నేను పి.యం.పి. పాసయ్యి రెండేళ్ళ నుంచి మొత్తుకుంటున్నా, నా మాట మేనేజ్‌మెంట్ పట్టించుకోవట్లేదు అనే బాధ ఒకవైపు. లెవెంత్ స్టాండర్డ్ లో ఉన్న కూతురుకి సాట్ ఎగ్జామ్‌లో 2400లకి 2400 మార్కులొచ్చినా ఇంకా ఏదో లోటు. అసలు వీళ్ళు మాక్సిమమ్ స్కోరు 2500 చేస్తే మా అమ్మాయి 2500 మార్కులు చేరుకుంటుదిగా అనే బాధ ఇంకో వైపు.

నన్ను మా ఫ్రెండ్ ఇంట్లో డ్రాప్ చేసి మా వాళ్ళు ప్రతి వీకెండు పార్టీకని బయలుదేరిన ప్రతిసారి ఈ సీను నాకు మామూలే.

అసలు మనం గరాజ్ క్లోజ్ చేసినామా అని మా సారు.

నా మతి మండ నేను సెక్యూరిటి అలారం ఆన్ చేసినట్టున్నాను అని మా మేడం అంతే, కారు యు-టర్న్ చేసి, గరాజ్ ఓపెన్ చేసి, అలారం ఆఫ్ చేసి, మళ్ళీ అలారం ఆన్ చేసి, గరాజ్ క్లోజ్ చేయడం అనే సీను నాకు, జూనియర్స్‌కి చాలా కామన్‌సీన్. ఈ విషయం మీద మేం జోకులేసుకుంటాం కూడా.

పిల్లల స్లీప్‌ఓవర్‌లు, కూపన్ ఎక్స్‌పీరేషన్‌లు, లూఫ్థాన్సా వాడు ఇంటర్నేషనల్ ట్రిప్పుకు రెండు సూటుకేసులకు బదులు ఒకటే ఎలౌ చేస్తున్నాడనే షాకింగ్ న్యూస్, ఈజీ పాస్‌వార్డ్ అయితే ఎవడైనా హాక్ చేస్తాడేమోనన్న అనుమానం, కాంప్లికేటెడ్ పాస్‌వార్డ్ అయితే మరచిపోతామేమోనన్న భయం... పాపం ఎన్ని కష్టాలండీ మనిషికి.

అందుకేనేమో ఫ్యూచర్ షాక్ అనే పుస్తకంలో ఆల్విన్ టోఫ్లర్ వ్రాసిన విధంగానే కొత్త కొత్త జబ్బులు పుట్టుకొచ్చాయి. అదేంటి ఉదాహరణకి అటెన్షన్ డెఫిసిట్ డిజార్డర్ (ఎడిడి) తీసుకోండి. జబ్బు చిన్నదే సుమా... కాని వేరే వాళ్ళను చచ్చేంత ఇబ్బంది పెడుతుంది. కాని ఒక మంచి జరుగుతుందండోయ్. డాక్టర్లు బాగుపడుతున్నారుగా.

మోరల్ ఆఫ్ ది స్టోరీ : టెన్షన్ తగ్గించండి. ఎటెన్షన్ పెంచుకోండి. ఏది ఏమైనా మనిషి బ్రతుకింతే!



# మనబడి

34 సంవత్సరాల తామా ప్రస్థానంలో మనబడి ఒక ప్రత్యేక మైలురాయి. ఎన్నో సంవత్సరాల క్రితం మొదలై, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ, చివరకు 2012లో సిలికానాంధ్ర మనబడితో కలసి అప్పటి తామా విద్యా కార్యదర్శి విజయ్ రావిళ్ళ గారి ఆధ్వర్యంలో సరికొత్త రూపుదిద్దుకున్నది. 2 తరగతులలో 34 మందితో మొదలైన మనబడి, సిలికానాంధ్ర సమన్వయకర్త విజయ్ రావెళ్ళ, తామా అధ్యక్షుడు వినయ్ మద్దినేని మరియు తామా ప్రస్తుత విద్యా కార్యదర్శి వెంకి గద్దె సారథ్యంలో ఈ 2015వ సంవత్సరంలో 210 మంది విద్యార్థులతో దిగ్విజయంగా నడుస్తోంది. మన మెట్రో అట్లాంటా తెలుగు ప్రజల కోరిక మేరకు, ఈ సంవత్సరం డన్‌ఉడిలో 3 తరగతులతో ఇంకో క్రొత్త ప్రదేశం ప్రారంభించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము. అదనంగా ఆల్ఫారెటాలోని తామా ఆఫీసులో 5 తరగతులు, మరియు కమ్మింగ్ నగరంలో 6 తరగతులు నిర్వహిస్తున్నాము. ప్రతి శనివారం 3 గంటల నుండి 5 గంటల వరకు తరగతులతో పాటు మౌఖికం మరియు లిఖితం లాంటి త్రైమాసిక, సంవత్సరిక పరీక్షలు జరుగుచున్నాయి. తరగతుల నిర్వహణలో సహకరిస్తున్న నగేష్ దొడ్డాక, వెంకట్ మీసాల అభినందనీయులు.

ఫిబ్రవరి నెలలో మనబడి విద్యార్థులు మాత్రమే పాల్గొని తాము మన బడిలో నేర్చుకున్న భాషా ప్రావీణ్యాన్ని అత్యంత జనరంజకంగా ప్రదర్శించిన సాంస్కృతికోత్సవానికి సుమారు 450 మంది వరకు హాజరై ఆనందించారు. అలాగే మే నెలలో తామా అధ్యక్షులు వినయ్ మద్దినేని మరియు తామా విద్యా కార్యదర్శి వెంకి గద్దె ఆధ్వర్యంలో జరిగిన తెలుగు మాట్లాట ఆటల పోటీలలో మొట్టమొదటి సారిగా మూడు విభాగాలలో మన మెట్రో అట్లాంటా పిల్లలు జాతీయ పోటీలకు ఎంపికవ్వడం గర్వకారణం. తదుపరి డల్లాస్‌లో జరిగిన జాతీయ పోటీలలో మన మెట్రో అట్లాంటా అమ్మాయి, సిసింద్రీల తిరకాటంలో ద్వితీయ స్థానం గెలుచుకుందని తెలియజేయుటకు గర్విస్తున్నాము. అలాగే ప్రకాశం తరగతి విద్యార్థులందరూ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారు గూగుల్ హంగవుట్ మరియు వెబ్‌కామ్ ద్వారా నిర్వహించిన పరీక్షలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. ఈ సంవత్సరం క్రొత్తగా బాలానందం అనే వీడియో కార్యక్రమం మరియు ఫారిన్ లాంగ్వేజ్ క్రెడిట్స్ కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి.



ఓపెన్ హౌస్, ఓరియంటేషన్ లాంటి ప్రాచుర్య కార్యక్రమాల నిర్వహణతో పాటు మనబడి అత్యంత దిగ్విజయంగా 210 మంది విద్యార్థులతో 3 ప్రదేశాలలో 14 తరగతులలో నిర్వహించడానికి తామా ఇ.సి., బోర్డులోని ప్రతి ఒక్కరు, అలాగే వాలంటీర్లుగా సహాయం చేస్తూ పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, ప్రత్యేకంగా మనబడి గురువులు చాలా ముఖ్యకారణం. అందరితోబాటు భాష నేర్చుకోవాలనే విద్యార్థుల పట్టుదల హర్షణీయం.

– విజయ్ రావిళ్ళ, సిలికానాంధ్ర సమన్వయకర్త,

– వెంకి గద్దె, తామా విద్యాకార్యదర్శి.



YUPPTV
LiveTV | Catch-up | Movies

Exclusive Telugu Offer



## BEST OF TELUGU ENTERTAINMENT
## ANYTIME ANYWHERE

Yupp Telugu Platinum Value

~~$419.88*/Year~~ $179.99*/Year

No Activation Fees

+50 Channels

**Watch on**

PlayStation, Xbox 360, Amazon Fire TV, Chromecast, Samsung, Sony, LG, Vizio, Sharp, Panasonic, Opera, YuppTV MediaPlayer and other internet enable devices.

**Call Now 1866-663-7557**
www.yupptv.com

*Terms & Conditions Apply, Refer to www.yupptv.com

# తామా నిర్వహించిన మరో గొప్ప కార్యక్రమం భక్త రామదాసు హరికథ




**అట్లాంటా తెలుగు సంఘం (తామా) వారు జూలై 21, 2015, మంగళవారం రాత్రి ఒక గొప్ప హరికథ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. సంగీత కళానిధి, తిరుమల తిరుపతి దేవస్థాన కళాశాల ఆచార్యులు డాక్టర్ ముప్పవరపు వేంకట నరసింహాచల శాస్త్రి గారు 'భక్త రామదాసు' హరికథను అనితర సాధ్యంగా గానం చేసి అందరినీ అలరించారు. శ్రీ రమేష్ పంచాగ్నుల గారు వయొలిన్ సహకారాన్ని, శ్రీ సురేష్ కోదండరామన్ గారు మృదంగ సహకారాన్ని అందించారు. స్థానిక శ్రీ సత్యనారాయణస్వామి గుడిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది రసజ్ఞులు విచ్చేసారు. మంగళవారం, పనిరోజు అయినప్పటికీ, తమ ఆఫీసు పనులన్నీ ముగించుకుని, ఇంత పెద్ద ఎత్తున హరికథకు అందరూ తరలి రావడం గొప్ప విశేషం.**

తామా కార్యవర్గ సభ్యులు శ్రీ మురళి బొడ్డు, శ్రీ వెంకి గద్దె కళాకారులను వేదిక మీదకి ఆహ్వానించారు. శ్రీ సత్యనారాయణ స్వామి




వారి గుడి పురోహితులు శ్రీ రవి మేడిచెర్ల గారు శ్రీ సింహాచల శాస్త్రి గారికి పూలమాల వేసి కార్యక్రమారంభం చేసారు. శ్రీ ఫణి డొక్కా, శ్రీ కిషోర్ మేడూరి కళాకారులను సభకు పరిచయం చేశారు. శ్రీ సింహాచల శాస్త్రి గారు గజ్జకట్టి గణేశ స్తుతి చేసి, చిందేసి రామదాసు వృత్తాంతాన్ని కర్ణపేయంగా గానం చేస్తుంటే, వారిలో వారి గుగ్గురువులైన శ్రీ ఆదిభట్ల నారాయణదాసు గారి అంశ సుస్పష్టంగా అగుపించింది. రామదాసుకు కబీరుదాసు పరంపరలోని ఒకానొక కబీరు గారి అనుగ్రహం కలగడం, వారు తన శిష్యుడైన రఘునాథునిచే రామదాసుకు మంత్రోపదేశం అనుగ్రహించడం, రామదాసు తన ఒక్కగానొక్క కొడుకుని కోలుపోవడం, మరల శ్రీరామానుగ్రహంతో ఆ పిల్లవాడు సజీవుడవడం, తానీషా వారి చేత పాలవంచ తహశీల్దారుగా నియమితులవడం, పిమ్మట భద్రాచలం కోవెల పునర్నిర్మాణ సంకల్పం కలగడం, నిధుల మళ్ళింపు, తానీషా ఆగ్రహం, శిక్ష, రామదాసు వారి రామభక్తి సామ్రాజ్య వైభవ ఆవిష్కరణ,



తానీషాకు రామ, లక్ష్మణులు ప్రకటితమై సొమ్ము చెల్లించడం, రామదాసు మోక్షాన్ని పొందడం ఇలా కథ ఎంతో అద్భుతంగా సాగింది. కాపీ, రంజని, ఖర హర ప్రియ, ఖమాసు, సరస్వతి, హిందోళము, ఆనందభైరవి, కంభోజి, మధ్యమావతి వంటి గొప్ప రాగాలలో సందర్భోచితంగా కీర్తనలను జోడిస్తూ సాగిన ఈ హరికథా గానం 'నభూతో' అని చెప్పుకునే రీతిలో జరిగింది.

కార్యక్రమం చివరిలో శ్రీ కిషోర్ మేడూరి గారు ఎంతో అందంగా, పొందికైన పదాలతో హరికథా కార్యక్రమ సమీక్ష చేసారు. శ్రీ డొక్కా సూర్యనారాయణ గారు, శ్రీమతి డొక్కా బాలా త్రిపుర సుందరి దంపతులు, శ్రీ సింహాచల శాస్త్రి గారిని శాలువాతో సత్కరించారు. తామా కార్యవర్గ సభ్యులు శ్రీ మురళి బొడ్డు, శ్రీ వెంకట్ గద్దె, శ్రీ మహేష్ పవార్ మరియు ఇతర మిత్రులు శాస్త్రి గారినీ, ప్రక్క వాద్య కళాకారులనీ సన్మానించి, జ్ఞాపికలను అందచేసారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీధర్ వాకిటి గారు వీడియో సహకారాన్నీ, శ్రీ వెంకట్ చెన్నుభొట్ల గారు ఆడియో సహకారాన్ని అందించారు.

తామా ఎడ్యుకేషనల్ సెక్రటరీ శ్రీ వెంకి గద్దె గారు తమ వందన సమర్పణలో అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఒక గొప్ప కార్యక్రమాన్ని చూసిన ఆనందం అందరి కళ్ళలోనూ కనబడింది.






# INDIAN INDEPENDENCE DAY

*A bright and sunny day made for a perfect setting to celebrate the 69th Indian Independence Day on Saturday August 15th, 2015. Telugu Association of Metro Atlanta (TAMA) celebrated India's independence day with great joy and gusto hosting around 1200 in the audience at the Skyland Business center in Cumming, Georgia.*

The program kicked off with Kids Fest with kids of all ages(from elementary to high school) participating in fun, entertaining and also educational activities like indoor running races, sack races, lemon and spoon, treasure hunt as well as drawing at elementary school level , essay writing at middle school level, public speaking at high school level and Quiz. The most important fact was that the theme for all these activities was based on the independence movement. The goal was to have our kids understand and appreciate Indian culture and the struggles of leaders to achieve India's independence. It was a great feeling to see the kids draw, write and talk and be inspired by them and their parents' dedication to inculcate the values in them. The interest and enthusiasm shown by the kids was a sight to be seen as Anjali Chhabria from TV Asia was conducting the quiz. The kids also enjoyed fun activities like face painting, balloon animals and also had fun jumping on the inflatables.




A seminar on Fire Disaster Preparedness was conducted by **American Red Cross** which was an informative session and talked about the need and planning for such



an eventuality as was experienced in the recent times in Atlanta. TAMA thanks Carisa Hettich, Preparedness and Partnership Manager from American Red Cross of Georgia for taking the time to spend a Saturday evening to educate the communicate and was felicitated with a plaque and shawl by past president Sri. Bala Indurthi and Smt. Madhavi Indurthi respectively.

The Emcees Swapna Katta and TAMA educational Secretary Venky Gadde kicked off the cultural programs all of which were based on patriotic themes with songs and performances of kids like Maa Telugu Talliki, Punya bhoomi naa desam, bharata mataku jejelu , desamunu preminchu manna and many more. Additional mention was a skit mostly from the Board and EC members about the independence movement.

The Consul General of India in Atlanta, **Sri Nagesh Singh** hoisted the Indian national flag and TAMA was appreciative of his presence as he had more than eight events to attend on the day. Special thanks to the audience for the participation as the Consul general mentioned that this was the best attended event that he has attended that day.

TAMA is also happy to have Tollywood hero **Varun Sandesh** whose family has recently moved to Atlanta. Despite his busy schedule, he was able to make it to the event, mingle with the audience and also entertained the crowd by interacting with them doing a movie related quiz.

One more guest in attendance was **Mr. Adhik Kadam** from India who has been working tirelessly with the non-profit organization **Borderless World Foundation** that works with thousands of affected children from Jammu and Kashmir. Mr. Kadam talked about their activities and also how we can help the kids.

Smt. Jyothi Chintalapudi presented information about Jayaho Kuchipudi to the audience.

TAMA Education Secretary Venky Gadde gave out information about the upcoming Manabadi classes starting from Sep 12th for the 2015-2016 school year.










Delicious food from **Sri Krishna Vilas** was served and the attendees had a chance to sit out in the open and enjoy their dinner followed by fireworks which brought great sense of fun and excitement to all, especially the kids.

TAMA thanks the volunteers, donors and entire community for their support in successfully coordinating the event.

**Thanks to the event sponsors for the event Beats & Events , Corp Systems, Datum Software, Delta Information Systems, Skyland Business Center, Sri Krishna Vilas, VCIT Solutions and Vensai Technologies.**



Thanks to all the volunteers Anil Yalamanchili, Anjaiah Chowdary Lavu, Anuradha Somesula, Archana reddy, Avinash gogineni, Bharat Maddineni, Devanand Kondur, Karunakar Boyanapally, Krishna Bojja, Mahesh Pawar, Manoj Tatikonda, Monish Jampala, Murali Boddu, Nagesh Doddaka, Nishchal pawar, Phani Adusumilli, Prabhakar Rao Kadiya, Praveen Duddu, Priya Balusu, Rajesh Jampala, Rajesh Tadikamalla, Rajesh Yallabandi, Raju Mandapati, Rakesh Kunnath, Ram Bandreddi, Ram Maddi, Rama Pawar, Rama Rao Nandikolla, Shantan Sakhamuri, Somashekar Rao, Sreechal pawar, Sri Harsha Yerneni, Sri Krishna Gouranga, Sridhar Paladugu, Srinivas Lavu, Srinivas Nimmagadda, Srinivas Rayapati, Subba Rao Vudathu, Subbarao Maddali, Sudhakar Vallurupalli, Suresh Sajja, Swapna Katta, Upendra Narra, Venkat Adusumilli, Venkat Chennubhotla, Venkat Meesala, Venky Gadde, Vijay Kothapalli, Viju Chiluveru, Vinay Maddineni who helped coordinate this program into a successful event.

TAMA also would thank Bytegraph Productions for video coverage, Prashant Kottari for pictures and Anjali Chhabria from TV Asia and Vakiti creations for their support.



BELLSOFT

## Best wishes from Bellsoft Inc.



BELLSOFT has been specializing in the IT industry since 1996, headquartered in Atlanta, Georgia, with offshore development centers in India. We provide consulting, project management, implementation and staffing services to Clients using the comprehensive suite of ERP, CRM, EAI and SCM products.

3545 Cruse Road • Suite 102 • Lawrenceville, Georgia 30044
Phone: 770-935-4152 • Fax: 770.935.4153
www.bellsoftinc.com • info@bellsoftinc.com

## Beats & Events – One Stop Event Management Services



- AUDIO, VIDEO, PHOTOGRAPHY & LIVE STREAMING
- VENUE, FOOD & PROFESSIONAL SERVICES COORDINATION
- DECORATIONS, LIGHTING, ENTERTAINMENT, LIVE KARAOKE & DJ
- WWW.BEATSANDEVENTS.COM – (678) 438 9091 – (678) 908 9325





# TAMA Scholarships




Telugu Association of Metro Atlanta (TAMA) hosted its scholarship ceremony for 2015 recently at Hyderabad's Ravindra Bharathi. The event was graced with the presence of prominent guests including former MLC and eminent educationalist Chukka Ramaiah IIT, MLC Sudhakar Reddy Pathuri, Rotary founding member and philanthropist Prasad Papolu, movie actress Kavitha and Rotary Club of Hyderabad Midtown president Ugam Raj Nahar.

Students started arriving at Ravindra Bharathi at 7:30 am from different parts of Andhra Pradesh and Telangana regions. Students were accompanied by a parent, or guardian, or teacher.

TAMA Scholarship Project coordinator Seetha Vallurupalli and director of board Mahesh Pawar had a conversation with scholarship recipients as well as their parents and teacher who expressed happiness at TAMA's initiatives at identifying the district toppers and recognizing them with a scholarship award. They thanked TAMA and TAMA donors for hosting the scholarship event.

Chittoor district topper Aishwarya said her sister Susmitha was a recipient of the TAMA scholarship in 2012, and she is very happy to receive the scholarship this year because that made her a favorite of her teachers. T. Sashikala from West Godavarisaid she already knew at the beginning of the year that TAMA gives scholarships to district toppers and when she got the results on 20th May receiving a 10 GPA, she was expecting a letter from TAMA. She said her father was a daily wage worker and this money will help her with her college education. Many students expressed a desire to become TAMA members and give scholarships to others in the future.



Actress Kavitha said if there was an organization like TAMA that helped her when she was a child, she would not have dropped out of school. Ugam Raj Nahar said they were very happy to be a part of the scholarship project. Chukka Ramaiah Garu said Telugu people in America are very generous and want give back to the motherland.

Seetha Vallurupalli and Mahesh Pawar, in their address, said the scholarship was only possible because of the generous support of donors like Platinum Sponsor Pramod Sajja and donors Ravi Kandimalla, Dr.Ravi Sarma, Sandhya and Viju Chiluveru, Krishnamohan Pinnamaneni, Dr. Sreeni Gangasani, Dr. B. Mohan, Sairam and Sudha Surapanenni, Gondi Gandhi, Subbarao Vadrevu. Rajashekar Chunduri, Malleshwari Atluri, Venkat Meesala, Raghava Thadavarthi, Meher Lanka, Phani Duggirala, Seshuram Gonella, Ratan Eluganti, Vijay Kothapally, Nageshwar Rao Doddaka, Mohan Reddy Komati, Ranakumar Nadella, Usha Mandava, Aruna Kailasa, Jaya Papolu and Krish Gadde.















# Badminton Tournament

Nonstop action make badminton one of the fastest racket sports in the world. TAMA Badminton Tournament in association with Atlanta Badminton club was held on September 12th 2015 at Atlanta Badminton Club. The event was graced by many players and it was a grand exhibition of master serves, forehands, backhands, clears, drop shots, smashes, drives and



more. The main intention of TAMA is not only to promote the awareness of Badminton to all its members but also to promote diversity and a record number of players from different origins came and participated in the tournament

Atlanta Badminton club is the home for many enthusiastic Badminton players and the club has 4 courts. The event was divided into 3 categories: Pro level, Intermediate level and Casual Level.

Bracket challenge was used to determine the tournament format. The morning session started around 9AM with Pro level Singles, Doubles and Mixed Doubles games. Pizzas, Chicken Biryani were provided to the players for lunch and Gatorades were provided to quench the thirst. The afternoon session started with Intermediate and Casual level singles and Doubles and Mixed Doubles games for men and women. The games continued till 10pm and cash prizes were distributed to winners and Runners along with the trophies.

All events need sponsors and this event was conducted successfully in a grand way because of generous donations from **Serenity Infotech** and **Virtue Group**. TAMA president Vinay Maddineni thanked the




sponsors for their help. Atlanta Badminton Club President Mr. Chandra Madhavan has helped a lot in organizing as well conducting this tournament in a successful way. All the EC and Board members of TAMA thanked him for his generosity.

Many TAMA EC and Board members helped in organizing the event starting from morning till wrapping up the game and **General Secretary Sri Harsha Yerneni** thanked them all for spending their valuable time to help conduct the event.






Serenity Info
TAMA
TELUGU ASSOCIATION
VIRTUEGROUP


30
TRUTH


ENGLAND






FITCH
PUMA




Best Compliments
from
Datum
SOFTWARE.
Software Solutions & IT Staffing
datumsoftware.com


BG
ByteGraph Productions
Photography, Video
Audio & Visuals
www.ByteGraph.Com
770-360-7777

పాత జ్ఞాపకాల తీపి గుర్తులు....

# పల్లెకు పోదాం



పచ్చని పంట పొలాలు, గల గల లాడే సెలయేరు, ఆహ్లాదకరమైన వాతావరణం, కమ్మని పిండివంటలు, మిరపకాయ బజ్జీలు, పునుగులు, జంతికలు, మైసూరు పాక్, బాదుషాలు, కాజాలు, జీడిపప్పు పకోడి, బూంది, గోలీలాట, బొంగరాలు, కబడ్డీ ఇంకా ఎన్నెన్నో... ఒక్కసారిగా చాలా పాత జ్ఞాపకాలు మళ్లీ గుర్తుకొచ్చాయి అంటున్నారు తామా పల్లెకు పోదాంకి వచ్చిన అట్లాంటా వాసులందరూ...

అట్లాంటా మహానగరం నుంచి ఒక గంట ప్రయాణం చేసి తూర్పు జార్జియా కొండల్లో ఉన్న యునికోయి పార్క్‌లో జరిగిన తామా వారి పల్లెకు పోదాం కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికి రెండు రోజుల పాటు పల్లెటూరి జీవనాన్ని నెమరువేసుకునేలా చేసింది... నూటయాభై మందికి పైగా వచ్చిన పిల్లలు, పెద్దలు ఎంతగానో ఆనందించి, ఉత్తేజితులై వెళ్ళారనుకోవడంలో అతిశయోక్తి లేదు.

వేకువజామున లేచి ఆరు బయట కూర్చుని వేడి వేడి ఇడ్లీ, దోశ, పొంగలి, నెయ్యితో కారప్పొడి, కొబ్బరిపచ్చడి, సాంబార్‌తో తిని, కమ్మని కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోవడం ఒక ఎత్తైతే, కొండల మధ్యలో పచ్చని పొలాలలో పరుగులెడుతూ, చక్కని పాటలు వింటూ, మ్యుజికల్ ఛైర్స్, బాట్మింటన్, రింగ్, కబడ్డీ ఆడుతూ, అక్కడే మధ్యాహ్నభోజనాలు చేసి కొద్దిగా విశ్రాంతి తీసుకుని మళ్లీ గోలీలు, బొంగరాలు, లెమన్ ఇన్ స్పూన్ లాంటి ఎన్నో ఆటలు ఆడుకుంటూ ఆనందంగా గడిపారు. సాయంత్రం మిరపకాయ బజ్జీలు, పునుగులు, టీ తాగుతూ ప్రకృతిని ఆస్వాదించారు.



రాత్రికి మరలా పసందైన భోజనం, తరువాత సంగీత విభావరి, తంబోలా ఆటలతో సమయం ఎలా గడిచిందో తెలియలేదు. ఇండియా నుంచి వచ్చిన పెద్దలు కూడా తామా వారిని ఎంతగానో మెచ్చుకుని ఇంత అద్భుతమైన కార్యక్రమం ప్రతి సంవత్సరం చేయాలని అభినందనలు తెలిపారు.

కార్యక్రమం ఇంత ఘనంగా జరగటానికి తోడ్పడిన స్పాన్సర్ ఇ.ఐ.యస్. టెక్నాలజీస్ అధినేత కిరణ్ పాషం గారికి, భోజనాలు ఏర్పాటు చేసిన పెప్పర్స్ రెస్టారెంట్ వారికి, మంచి సంగీతాన్ని అందించిన చెన్నుభొట్ల వెంకట్, శారద, భానుశ్రీ గార్లకు, కెమెరా సహకారం చేసిన ముదిగొండ కిరణ్ గారికి, కార్యక్రమం సజావుగా సాగటానికి ఎంతగానో తోడ్పడిన నిమ్మగడ్డ శ్రీనివాస్, భరత్ మద్దినేని, అట్లాంటాలో ఉన్న తానా కార్యవర్గ సభ్యులు యలమంచిలి అనిల, లావు అంజయ్య చౌదరి, గుర్రం గౌతం కుమార్, తానా ఫౌండేషన్ ట్రస్టీ లావు శ్రీనివాస్ తదితరులకు, తామా కార్యవర్గ సభ్యులు బొడ్డు మురళి, మీసాల వెంకట్, యాళ్ళబండి రాజేష్, బలుసు ప్రియ, తాటికొండ మనోజ్, బోర్డు సభ్యులు మహేష్ పవార్, దొడ్డాక నగేష్, దేవానంద్ కొండూర్, బొజ్జా కృష్ణ, అడుసుమల్లి వెంకట్, మద్దాలి సుబ్బారావు గార్లకు ఛైర్మన్ జంపాల రాజేష్, ప్రెసిడెంట్ వినయ్ కృతజ్ఞతలు తెలిపారు.












# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో

ఈ సంవత్సరం చిన్నా, పెద్ద, ఊరు, వాడ, పట్టణం, దేశం తేడా లేకుండా ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూ కలసి జరుపుకున్న బతుకమ్మ పండుగ చూడడానికి కనులకి ఇంపుగా, మనసుకి ఆనందంగా ఉంది. అవడానికి ఇది కేవలం తెలంగాణా వారి పండుగే అయినా తెలుగువారు అందరూ కలసి జరుపుకోవడం అభినందించదగ్గ విషయం.



పురాణాల్లో చాలా కథలు ఉన్నా నాకు తెలిసిన మరొక విషయం చెప్తాను. వర్షాకాలం మొదలయ్యాక వచ్చే రెండో పండుగ బతుకమ్మ. మొదలుగా మనకు వినాయక చవితి వస్తుంది. పెళపెళమనే ఎండలు ముగిసాక పడే వర్షాలకు కాస్త కోలుకొని అన్ని మొక్కలు, చెట్లు చిగురిస్తూ ఉండే సమయానికి గుర్తుగా వినాయక చవితి జరిపి ఆదిదేవుడైన గణనాధునికి అన్ని రకములైన ఆకులని, ఆ సమయానికి దొరికే పళ్ళని సమర్పిస్తాము. అలాగే బతుకమ్మకి కూడా వసంత కాలంలో అప్పుడప్పుడే పూస్తున్న అన్నిరకములైన పువ్వులని సేకరించి ఆది దేవత అయిన గౌరీ దేవికి సమర్పిస్తాము. అది కూడా తొమ్మిది రోజులు ఆడి ఆఖరున మన ఇంటి ఆడపిల్లని అత్తారింటికి సాగనంపినట్లు సారె పెట్టి, పట్టుబట్ట కట్టి గౌరమ్మను సాగనంపుతాం.

పొద్దున్నే లేచి ఊరంతా తిరిగి అందరికన్నా ఎక్కువ పువ్వులు కోసుకొని, చెరువులకు వెళ్ళి కలువ పువ్వులు, ఊరి చివరికి వెళ్ళి బస్తాల్లో తగ్గెడు పువ్వులు కోసి, మధ్యలో వెయ్యడానికి బస్తాలకి చింతాకు కోసి ఊరందరిలో మన బతుకమ్మనే పెద్దగా అందంగా ఉండాలని కష్టపడి బతుకమ్మని చేస్తారు. ఇంట్లో ఎంతమంది ఆడపిల్లలు ఉంటే అన్ని బతుకమ్మలు చెయ్యాలని ఒక అనవాయితీ ఉంది. అందమైన బతుకమ్మకి బహుమతి కూడా ఉంటుంది కదా. మరందుకనే ఇంకాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి చేసేవాళ్ళం. సాయంత్రం అవ్వగానే ఊరంతా పండుగ వాతావరణం కొట్టొస్తుంది. మేళ తాళాలతో ఊరేగింపుగా బతుకమ్మని గుడిలోకి తీసుకెళ్ళి ఆడుకునేవాళ్ళం.

ఈ కారణంతోనైనా తమ ఇంటి ఆడపడుచులను కలవవచ్చని అందరూ ఆడపిల్లలను తమ ఇళ్ళకు పిలుచుకునేవాళ్ళం. అలా తమ చిన్న నాటి స్నేహితులను కలవవచ్చని అందరూ తమ ఊళ్ళకి వెళ్ళేవాళ్ళు. ఏదేమైనా ఈ పండగలన్ని ఒకరితో ఒకరు కలవడానికి మన పెద్దలు పెట్టారని నా నమ్మకం.

స్వాతి రంగా



# Mahila Sambaralu

*Focused on celebrating women, TAMA conducted Mahila Sambaralu in grand fashion in Atlanta. Spread over two days on consecutive weekends, the programs were designed in a unique and innovative way where all the participants had an opportunity to have fun and enjoy the celebrations. For the first time the program was designed, planned and executed by the spouses of the Board and Executive committee in coordination with TAMA.*

Day one kicked off with fun games like KhoKho, Tenninkoit, Badminton, Musical Chairs as well as tokkudubilla ,oohalugusagusa lade, Atlanta Annapurna, vundammabotttupedatha , padavipanchi, chitrambhalarevichitram, atlanta nota telugumaata and online contests like Maavoori maharani and Moodu tarala muddu gummalu. It was an all-day event where each and every participant leaving happy to have spent a memorable day having fun and enjoyment.

Day two on the next weekend started with media secretary Priya Balusu and board member Krishna Bojja inviting MahilaSambaralu organizing committee Sujatha Jampala, Rama Pawar, Haripriya Sarvepalli, Srivalli Maddi, Shilpa Maddineni , Shailaja Meesala, Naveena Gadde, Sreelakshmi Adusumilli, Priya Tatikonda on to the stage. The emcee for the evening, multi-talented Singer Madhoo kicked off the event with inviting doctors who volunteer at TAMA clinic, Manabadi Teachers, spouses of sponsors onto the stage to light the lamp and start the program.

The program included more fun activities like Medaduki Metha, Makkiki Makki, Padam Naadi Paata Meedi, Cheppukondi Chooddam, game show called Gadasari Atta SogasariKodalu enthralled the audience by involving each and every one and most of them winning gifts. Another program that the audience loved was "Surprise your spouse" where the husbands sent a one minute video about their wife. This had everyone enjoying listening to different ways







men express their feeling towards their spouse. One more informative program “Different Walks of Life” presented interviews with women in different careers talking about them and giving advice on their experiences also held the audience attention.

The program concluded with the dance floor opening up and with the audience grooving to the beautiful songs sung by Singer Madhoo and Sarada.



Winning prizes in the raffle included saree sponsored by MythilyJasthi of Shree Collections, Archana Reddy of Krishna Training and also six month subscriptions for Yupp TV. Winner of Gadasari Atta SogasariKodalu contest received a saree sponsored by Vijaya Collections.

All this would not have been possible without the support of dedicated volunteers AnithaAthota, AnuGudapati, GowriYedavalli, HaveelaKatta, KavithaKatragadda, MadhaviKakani, Neelima Sappidi, SahanaaBalusu, Shashi Kala, Tanuja Puvvada and Event sponsors **Infosmart Technologies, Bellsoft, Vensai Technologies, Yupp TV, Bawarchi Restaurant, Skyland Business Center** and Gift sponsors **Srinivas Gupta Gubba, Krishna Training**.

Special thanks to doctors Dr. Indira Mallempati, Dr. CharitaSuryadevara, Dr. Shylaja Reddy, Dr. Krishna Goli, Dr. Anju who volunteer at TAMA Clinic and Manabadi teachers for their tireless efforts and their contributions to TAMA.

Thanks go out to Madhu of **Siri's events**who had taken care of the amazing setup of decorations from the stage background to the table designs and also the special photo area which most of the women took advantage of.

Thanks to Prashant Kollipara and Bytegraph productions team for the awesome coverage of audio, video and lightning arrangements.

And to the tremendous support from the team of the EC and board led by Ram Maddi and Volunteers Satya Bommisetty, Prasanth Veerabomma, Deepak in the parking area where the women were treated with "valet service" and each and every participant was very appreciative of the kind of effort that TAMA put in.


























తెలుగు సంఘం

# Chess Tournament




Chess has been an integral part of our culture with its origins from ancient India. Since we have seen a lot of our kids actively participating in chess tournaments all over Atlanta, TAMA started organizing rated chess tournaments working in collaboration with Championship Chess. The first TAMA Chess tournament sponsored by Vensai Technologies was conducted on May 2nd 2015 at South Forsyth Middle School. With five sections (three rated sections, an unrated scholastic and unrated adult) the tournament received good response from the community that we planned one more in the second half of the year. With an attendance of 45 participants for a chess tournament conducted by TAMA, this was a successful event. Another fun part was the kids enjoyed the pizza provided for lunch and the medals awarded to all the participants. TAMA also thanked Ashok Myneni representing WAHTHY (We Are Here To Help You) for presenting gift cards to all the kids.



In continuation with the enthusiasm of the participants as well, TAMA organized one more chess tournament sponsored by Best Brains on October 24th, 2015 at Big Creek Elementary School. The attendance at this tournament increased more the 150% from the last time and this time, cash prizes were also awarded to the winners. All the participants received participation certificates and they also enjoyed pizza served for lunch.

Based on the input received from the parents and participants, TAMA is planning on making this a regular event every year. We are planning on conducting two tournaments every year (one in the first half of the year and the other in the second half) and we hope to increase participation as well as prizes based on attendance. We have to appreciate the help provided by tournament directors Parnell Watkins Jr and Keith Sewell in coordinating the tournaments which enabled us to make these as rated tournaments.

# Chess Tournament Sponsored by Vensai Technologies (May)















# Chess Tournament Sponsored by Best Brains (October)





















iiTworkForce.com
I.T. Training on Real Time Live projects
Staffing | H1B | Green Card
Practice on Real Time Projects with support from Industry Experts
Build Real Resume with Real Experience
Prepare for Face2Face interviews & Career Success
Work@iiTworkForce.com
+1-408-715-7889


KrishnaTraining.com
Get Transformed
Since 2001
Specialized in
QA
TRAINING

# TAMA - TYLA Public Speaking and Essay Writing Contest

On Saturday, October 31, 2015, around thirty students, ranging from fourth to eighth grade, convened to compete in a public speaking and writing contest hosted by The Young Leaders Academy, and sponsored by TAMA. Selected topics allowed students to combine their creativity with their knowledge of current events, and the essays and speeches constructed by students left parents, sponsors, and judges in awe of the students' capabilities.










Essays and speeches were evaluated by professionals, and positive and constructive feedback was provided for each participant. Trophies were awarded for first through third place for each grade level in both competitions.

First place public speaking winners include: Anish Madireddy, Nina Thakur, Nidhi Reddy, Sindhu Mettupalli, and Saidharshna Dhantu. First place writing winners include: Anish Madireddy, Nina Thakur, Nishta Reddy, Tharini Ramakrishnan Kavitha, and Padmesh Ezhilmuthu.

TYLA and other sponsors were pleased with the quality of this contest and intend to host more in the coming months.



With Best Compliments From

**Serenity Infotech**

Software Solutions and Consulting

**ATLANTA**

Corporate Office
950 Scales Road, Bldg. 100
Suwanee, GA 30024
770-242-9966

**SAN FRANCISCO**

1811 Santa Rita Road, Suite 200
Pleasanton, CA 94568
925-931-9070

**BOSTON**

300 Brickstone Sq., Suite 201
Andover, MA 01810
770-377-7637

**HYDERABAD**

DLF Cyber City 1st Floor,
Gachibowli, Hyderabad
Telangana, India 500 019

www.serenityinfotech.com

PEPPERS

**PEPPERS INDIAN RESTAURANT**

13020 MORRIS RD, SUITE J
ALPHARETTA, GA – 30004
☎ **678-339-1999**

10745 ALPHARETTA HWY
ROSWELL, GA – 30076
☎ **678-691-5246**

We do **CATERING & LIVE DOSA PARTY**
On All Special Occasions and Events

**ROSWELL LOCATION Specials**

**Unlimited DOSA** on Every **WEDNESDAY** from **6 PM – 10 PM**

**WWW.THEPEPPERSRESTAURANT.COM**

# భగవంతుడిచ్చిన భిక్ష

పెమ్మరాజు వేణుగోపాలరావు– అట్లాంటా

నేనొక చిన్న ఆకుని
కాంతికిరణాలు సోకిన పచ్చని నా ఆకారం
కలవరపెట్టింది
ఒక అమాయకుని మనస్సుని
ఎవరికోసమీ ఆకు
ఎండి రంగులుమారి నేలపై పడి నలిగిపోయే ఈ
ఆకుల జీవితానికి సార్థకమేమిటి?
పాపం ప్రశ్నకి సమాధానం లేక
పరితపించాడు మానవుడు.

నేనొక చిన్న ఉపగ్రహాన్ని
సూర్యమండలంలో నా నివాసం
పరిభ్రమణం చేస్తున్నాను
మరొక పెద్ద గ్రహం చుట్టూ

నా తిరుగుడు నా వాలకం
కలవరపెట్టింది
ఒక అమాయకుని మనస్సుని
ఎవరికోసమీ పరిభ్రమణం?
విసుగు విరామం లేక
పరుగెత్తే జీవితాని కర్థమేమిటి?
పాపం ప్రశ్నకి సమాధానం లేక
పరితపించాడు మానవుడు.

నేనొక నక్షత్రాన్ని
అసంఖ్యాకమైన గేలక్సీలలో
ఒక పాలపుంతవంటి క్షేత్రంలో
తిరుగుతున్నాను గిరగిరా
మండుతూ, వెలుగుతూ
నాతో బయలుదేరినవెన్నో
కాలగర్భంలో కలిసిపోయాయి
జారిపోయాయి పుంతలోకి
నా అవస్థలు నా మనుగడ
కలవరపెట్టింది
ఒక అమాయకుని మనస్సుని
ఎవరికోసమీ వెలుగులు
ఎంతదూరమీ మిణుకులు
అర్థమేమిటీ వింతలకు?
పాపం ప్రశ్నకి సమాధానం లేక
పరితపించాడు మానవుడు.
నేనొక అంతులేని అగాధాన్ని
రోదసిలో నా కన్నా బరువైనది లేదు
నా నోటపడిన ప్రతి వస్తువు
రూపు రేఖలు మారి నలిగి నశించిపోతుంది.
నన్ను చూడగలిగిన భాగ్యం లేకపోయినా
నా ఉనికిని గ్రహించిన
ఒక అమాయకుని మనస్సు
కలవరపడింది.
ఈ లోకంలో ఇలాంటి
కబళించే రాక్షసత్వాలు ఎందుకు?
పాపం ప్రశ్నకి సమాధానం లేక
పరితపించాడు మానవుడు.

ఎటువేపు దృష్టిసారించినా
ప్రశ్నల సముదాయమే
రణగుణధ్వనులమయం తేనెటీగల పట్టు
బ్రతికున్న ప్రతి మానవునికిది శిక్ష.

మరెవ్వరికి లేదుట
మానవజన్మకున్న మహత్తు.
మహత్ చిత్తబుద్ధి అహంకార
సమన్వితమైన మనస్సు
భగవంతుడిచ్చిన భిక్ష.

ఆత్మార్పణ
విశ్వమంతా తిరిగి వచ్చిన
విద్యుత్కాంతి కణమొకటి
వికసించిన మందారంలో
ప్రవేశించి ఘనీభవించింది.

మందార సుమపరాగంలో
మణగి ఉన్న జీవాణువొకటి
మనసిచ్చి మాట్లాడింది
‘ఏ నక్షత్ర మండలంలో
జన్మించిన శక్తివో నీవు
నీతో సంపర్కం నా అదృష్టం
దేవుడిచ్చిన వరం నీవిచ్చిన చైతన్యం”
బ్రహ్మజ్ఞాని నేత్రద్వయాలచేరి
బ్రహ్మైక్యత పొందు కోరిక విడచి
పుష్పపరాగ రేణువుల మధ్య
అనంతమగు తన జన్మకు స్వస్తి చెప్పి
ఆత్మార్పణ చేసుకున్న కాంతికిరణం
విశ్వాగ్నికి సమిధగ మారిన విద్యుత్తు

# దీపావళి



భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి వీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సహాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని త్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణాసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్థశి. దీన్ని నరక చతుర్థశిగా జరుపుకుంటారు.

## దీపాలంకరణ మరియు లక్ష్మీపూజ

**దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్।**
**దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమ్మోస్తుతే॥**

దీప జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనో వికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు.

మహిళామణులంతా ఆశ్వీయుజ బహుళ చతుర్ధశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిగిస్తారు. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానాలను ఆచరించి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు. పైగా ఈ దీపావళి శరదృతువులో అరుదెంచడం విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ విశిష్టత కలదు. పూర్వం దుర్వాసమహర్షి ఒకమారు దేవేంద్రుని అతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు.

ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతము అను ఏనుగు మెడలో వేయగా అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసనుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పొగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు.

ఈ పరిస్థితిని గమనించిన శ్రీమహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

ఆ సమయంలో శ్రీ మహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండడం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ... త్రిలోకాధిపతీ... “నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మి రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మిగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని” సమాధానమిచ్చింది.

అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

## నరక చతుర్దశి :

ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధిపొందింది. నరకాసురుడనే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోక కంటకుడైనందున మహావిష్ణువు వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ



భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది.

అప్పటికి నరకాసురుడు లోక కంటకుడై చేస్తున్న అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్య జరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు.

నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమావాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజలు దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

**దీపావళి...** దీపావళి అంటే దీపోత్సవం. ఆ రోజు దీప లక్ష్మి తన కిరణాలతో అమావాస్య చీకట్లను పారద్రోలి జగత్తును తేజోవంతం చేస్తుంది. ఆ వేళ సర్వశుభాలు, సంపదలు ప్రసాదించే లక్ష్మీదేవిని పూజించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. దివ్వెల పండుగ దీపావళినాడు లక్ష్మీదేవిని పూజించడానికి కారణం శాస్త్రాలలో క్రింది విధంగా చెప్పబడింది.

**తైలే లక్ష్మీర్జలే గంగా దీపావళి తిథౌవసేత్!**
**అలక్ష్మీ పరిహారార్థం తైలాభ్యంగో విధీయతే!.**

దీపావళినాడు నూనెలో (ముఖ్యంగా నువ్వుల నూనె) లక్ష్మీదేవి, నదులు, బావులు, చెరువులు మొదలైన ఈటి వనరులలో


tama.org fb.com/tama1981 info@tama.org

గంగాదేవి సూక్ష్మరూపంలో నిండి వుంటారు. కనుక ఆ రోజు నువ్వుల నూనెతో తలంటుకుని సూర్యోదయానికి ముందు నాలుగు ఘడియలు అరుణోదయ కాలంలో అభ్యంగన స్నానం తప్పకుండా చేయాలి. ఇలా చేయడం వల్ల దారిద్ర్యం తొలుగుతుంది. గంగానదీ స్నానఫలం లభిస్తుంది. నరక భయం ఉండదనేనది పురాణాలు చెపుతున్నాయి.

అమావాస్యనాడు స్వర్గస్తులైన పితరులకు తర్పణం విడవడం విధి కనుక దీపావళి నాడు తైలాభ్యంగన స్నానం తరువాత పురుషులు జలతర్పణం చేస్తారు. యమాయ తర్పయామి, తర్పయామి తర్పయామి' అంటూ మూడుసార్లు దోసెట్లో నీరు విడిచిపెట్టడం వల్ల పితృదేవతలు సంతుష్టి చెంది ఆశీర్వదిస్తారు.

స్త్రీలు అభ్యంగన స్నానానంతరం కొత్త బట్టలు కట్టుకుని ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులు తీర్చి గుమ్మాలకు పసుపు, కుంకుమలు రాసి మామిడాకు తోరణాలు కట్టి సాయంత్రం లక్ష్మీపూజకు సన్నాహాలు చేసుకుంటారు. రకరకాలైన రుచికరమైన భక్షభోగ్యాలతో నైవేద్యానికి పిండివంటలు సిద్ధం చేయడం, మట్టి ప్రమిదలలో నువ్వుల నూనె పోసి పూజాగృహంలో, ఇంటి బయట దీప తోరణాలు అమర్చడం, ఆ రోజంతా ఎక్కడా లేని హడావిడి, ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తుంటాయి.



**దిబ్బు దిబ్బు దీపావళి**

అంటూ చిన్న పిల్లలంతా గోగునార కట్టలకి చిన్న చిన్న గుడ్డ ముక్కల్ని కట్టి వెలిగించి దిష్టి తీయడాన్ని మనం సంప్రదాయంగా కొన్ని ప్రాంతాల్లో చూస్తాంటాం. సాయంత్రం ప్రదోష సమయంలో దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షిణ దిశగా నిలబడి దీపం వెలిగించడాన్ని ఉల్కాదానం అంటారు. ఈ దీపం పితృదేవతలకు దారి చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ దీపం వెలిగించిన తరువాత కాళ్ళు కడుక్కొని ఇంటిలోపలకు వచ్చి తీపి పదార్థం తింటారు. అటు తరువాత పూజాగృహంలో నువ్వుల నూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై లక్ష్మీదేవిని ఆవాహన చేసి విధివిధానంగా పూజిస్తారు. పూజానంతరం అందరూ ఉత్సాహంగా బాణాసంచా కాల్చడానికి సంసిద్ధులౌతారు. చిచ్చుబుడ్లు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, మతాబులు, కాకరపువ్వొత్తులు, కళ్ళు మిరుమిట్లు గొలుపుతుంటే మరో ప్రక్క సీమటపాకాయల ఢమఢమ ధ్వనులతో మ్రోగుతుంటాయి పరిసరాలన్నీ. ఈ విధంగా బాణాసంచా కాల్చడానికి ఒక ప్రయోజనం చెప్పబడింది. పురాణాలలో, ఆ వెలుగులో, శబ్ద తరంగాలలో దారిద్ర దుఃఖాలు దూరంగా తరిమి వేయబడి లక్ష్మీకటాక్షం సిద్ధిస్తుందని, అంతేకాక వర్షఋతువులో ఏర్పడిన తేమవల్ల పుట్టుకువచ్చే క్రిమికీటకాలు బాణాసంచా పొగలకి నశిస్తాయి.

అసుర నాశనానికి, ధర్మ ప్రతిష్టాపనకు గుర్తుగా అమావాస్యనాడు జరుపుకునే దీపావళి పండుగనాడు లక్ష్మీదేవికి ప్రతీకగా వెలుగులు విరజిమ్మే దీపలక్ష్మిని పూజించడం సర్వశుభాలు ప్రసాదిస్తుంది.

ఉత్తరాదివారు ముఖ్యంగా వ్యాపారులు దీపావళి రోజును కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఆ రోజు లక్ష్మీదేవి పూజచేసి కొత్త ఖాతా పుస్తకాలు తెరుస్తారు. దీపావళి పండుగల్లాంటివే ప్రపంచంలోని అన్ని సమాజాల్లోనూ ఉన్నాయి.

# Planning to buy or sell a home?

## Consult with a full time realtor who has lived in the area for about thirty years and has the knowledge and experience needed to advise you

***Whether you are buying a new construction or an existing home such as a resale, short sale, foreclosure -***

- *We advise and guide you through the whole process till closing*
- *We will be present at all your meetings with other parties in the transaction, even on weekdays*
- *We will provide you with references for inspections and financing if required*
- *Monitor the complete process till closing*

***We help you analyze and understand the following -***

- *Overall value of a potential home*
- *Contractual matters*
- *Quality of a builder*
- *Environmental factors*
- *Ever changing school districts*
- *Potential for negotiation*
- *Factors you need to consider for resale while choosing a home to buy*
- *Various fees in the settlement statement before and at closing*



Shyam Nagalla
Realtor
Nagalla Realty Consultants LLC
(678) 643-0375



# DARE AND WE WILL TAKE YOU THERE

To the top of your career, where the sun shines brighter and success looms larger on the horizon. Headquartered in Atlanta, Paramount commands a wealth of domain experience in IT Resourcing, IT consulting and software development, serving a slew of blue-chip companies across the globe.

PARAMOUNT
SOFTWARE SOLUTIONS

4030 Old Milton Parkway,
Alpharetta, GA 30005

P: 770 857 8348
F: 770 234 3823

info@paramountsoft.net
www.paramountsoft.net

Inc. 5000 America's Fastest-Growing Private Companies

Atlanta's Best and Brightest Companies to Work For Winner 2015

USPAACC Fast 100 Asian American Business